# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 15-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:145 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఒక గీత.. లక్షల ప్రాణాలు..

భారత్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో, దేశ చరిత్రలో చెరగని విషాదాన్ని మిగిల్చిన 1947 నాటి విభజన గాయాలు మరోసారి గుర్తుకొస్తున్నాయి. లక్షలాది మంది ప్రాణాలను బలిగొని, కోట్లాది మందిని నిరాశ్రయులను చేసిన ఆ విభజన వెనుక ఉన్నది కేవలం ఒక సరిహద్దు రేఖ.




## ఆపరేషన్ సిందూర్
# చారిత్రాత్మకం
## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- భారత రక్షణ చరిత్రలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయి
- సరిహద్దు ఆవల ఉగ్రవాద స్థావరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి
- పహల్గామ్ దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం
- మేం కయ్యానికి కాలుదువ్వం, కానీ ప్రతీకారానికి వెనుకాడం



భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు.

న్యూఢిల్లీ,ఆగస్టు14,(నిజం చెపుతాం) కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది" అని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది" అని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు.

## ఢిల్లీ వీధి కుక్కల
# వివాదం
### అధికారుల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- వీధి కుక్కల తరలింపుపై సుప్రీంకోర్టులో వాడీవేడి వాదనలు
- ఆదేశం రాకముందే కుక్కలను పట్టుకోవడంపై అధికారులకు ధర్మాసనం ప్రశ్న
- గతేడాది 37 లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయన్న ప్రభుత్వం



హైదరాబాద్,ఆగస్టు14,(నిజం చెపుతాం) ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో వీధి కుక్కలను పట్టుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి కుక్కలను షెల్టర్ హోమ్స్‌కు తరలించాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలు బహిర్గతం కాకముందే అధికారులు వాటిని పట్టుకోవడం ఎలా మొదలుపెట్టారని ధర్మాసనం ప్రశ్నించింది. జంతు నియంత్రణ మార్గదర్శకాలను సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని అధికారుల తీరుపై మండిపడింది.

## జమ్మూ కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్ పై
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- జమ్మూ కశ్మీర్ కిష్త్వార్‌లో ఆకస్మిక వరదలు
- ఘటనలో 38 మంది దుర్మరణం, 100 మందికి గాయాలు
- బాధితులకు అన్ని విధాలా సాయం అందిస్తామని ప్రధాని హామీ



న్యూఢిల్లీ,ఆగస్టు14,(నిజం చెపుతాం) జమ్మూ కశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో గురువారం సంభవించిన క్లౌడ్ బరస్ట్ (కుంభవృష్టి), ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘోర విపత్తులో 38 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని ప్రధాని భరోసా ఇచ్చారు.

## తెలంగాణలో రాగల మూడు రోజుల్లో
# అతి భారీ వర్షాలు

- తెలంగాణకు ఐదు రోజుల పాటు భారీ వర్ష సూచన
- జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల తదితర జిల్లాల్లో అతి భారీ వర్షాలు



హైదరాబాద్,ఆగస్టు14,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపటి నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## శ్రీశైలం జలాశయానికి
# కొనసాగుతున్న వరద

- జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1,17,221 క్యూసెక్కుల వరద నీరు
- శ్రీశైలం ఏడు గేట్లు పది అడుగుల మేర ఎత్తి 1,87,208 క్యూసెక్కుల నీరు సాగర్ కు విడుదల
- శ్రీశైలం ప్రస్తుత నీటి మట్టం 882.10 అడుగులు



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. సుంకేశుల, జూరాల నుంచి 1,17,221 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది.

## పోడు రైతులకు
# పట్టాలు ఇవ్వాలి
### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- పోడు భూముల పట్టాల కోసం పోరాడుతున్న నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారన్న కేటీఆర్
- రేవంత్ ప్రభుత్వ గూండాగిరికి ఇది నిదర్శనమని మండిపాటు
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నేతలను వెంటనే విడుదల చేయాలి




హైదరాబాద్,ఆగస్టు14,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా పలువురు ఇతర నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోడు భూముల పట్టాల కోసం పోరాడుతున్న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతులకు అండగా నిలిచినందుకు బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రైతుల చేతికి సంకెళ్లు వేశారని, వారి కోసం పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేశారని... ఇది రేవంత్ ప్రభుత్వ గూండాగిరికి నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు.






## బేగంబజారులో కుప్పకూలిన
# పురాతన భవనం

- ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం
- భవనం శిథిలావస్థకు చేరుకుందని గతంలోనే నోటీసులు జారీ చేసిన జీహెచ్ఎంసీ
- నోటీసులు పట్టించుకోని యజమాని



హైదరాబాద్,ఆగస్టు14,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలోని బేగంబజార్‌లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఒక పురాతన భవనం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ భవనం శిథిలావస్థకు చేరుకున్నందున దానిని కూల్చివేయాలని జీహెచ్ఎంసీ అధికారులు గతంలోనే భవనం యజమానికి నోటీసులు జారీ చేశారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం
# ఖూనీ అయింది
### ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన యాంకర్ శ్యామల



ఆగస్టు14,(నిజం చెపుతాం) పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రంగా స్పందించారు. ఈ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆమె వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల నాటి వెబ్ కాస్టింగ్ ఫుటేజీని ప్రజల ముందు పెట్టాలని సవాల్ విసిరారు.




# నిజాంనగర్ బీటి రోడ్డు నిధులు మంజూరు

**- నిర్మాణంలో జాప్యం**
**- వర్షాలకు బురద మయమైన రోడ్డు - అనేక ఇబ్బందులు పడుతున్నా గ్రామ ప్రజలు**
**- బీటి రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం**
**- రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**






డిండి ఆగస్టు 14 (నిజంచెపుతాం):డిండి మండలం నిజాంనగర్ గ్రామానికి బీటీ రోడ్ లేక మట్టి రోడ్డుతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతు ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు మట్టి రోడ్ కాస్త గుంతల మయంగా మారి నీటి గుంతలతో బురద మయంగా మారి గ్రామానికి వెళ్లకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గత ప్రభుత్వంలో దాసరి నెమలిపూర్ నుంచి వయా ఆకుతోటపల్లి నిజాంనగర్ మీదుగా చెరుకుపల్లి పి డబ్ల్యు డి రోడ్డు వరకు 10.50 కిలో మీటర్ల ఒక కోటి 40 లక్షల నిధులు మంజూరు అయి టెండర్ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ బీటీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు నాన ఆవస్థలు పడాల్సిన పరిస్థితి ఎదురయింది నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులు ప్రారంభించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది తక్షణమే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి పనులు ప్రారంభించాలని నిజాంనగర్ ప్రజలు కోరుతున్నారు.

# నిజాం నగర్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

**- నిజాం నగర్ గ్రామ వాసి ఇంజమూరు శేఖర్**



డిండి ఆగస్టు 14(నిజంచెపుతాం)డిండి మండలము నిజాంనగర్ గ్రామపంచాయతి నందుఇటీవల కురిసిన వర్షాల కారణంగా నిజాం నగర్ గ్రామం రోడ్డు పూర్తిగా బురద మయంగా మారి గుంతల్లో నీరు నిలిచి ఈ రోడ్డు గుండా నిజాం నగర్ గ్రామానికి వెళ్లాలంటే గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి దాసరి నెమలి పూర్ నుంచి వయా ఆకుతోటపల్లి నిజాం నగర్ మీదుగా చెరుకుపల్లి పి డబ్ల్యు డి రోడ్డు వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించి ఆ గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వింజమూరు శేఖర్ అధికారులను కోరారు లేని పక్షంలో ప్రజా ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# భారీ వర్షాల్లో సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులు జాగ్రత్తగా ఉండాలి

**- ం డాక్టర్ అంకం శ్రీనివాస్**



ఆలేరు ఆగస్టు 14 (నిజం చెపుతాం )భారీ వర్షాల పరిస్థితుల్లో గ్రామీణ వైద్యులు జాగ్రత్తలు పాటించాలంటూ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంకం శ్రీనివాస్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాకలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.అదే విధంగా గ్రామీణ వైద్యులు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలి అన్నారు.వర్షాల్లో బైక్‌లపై ఇంటింటికి తిరుగుతూ వైద్య సేవలు అందించే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తూ,ఎమర్జెన్సీ పరిస్థితుల్లో మాత్రమే బయటకు వచ్చి సేవలు అందించాలనీ. అనవసరంగా నీళ్లలో,బురదలో తిరుగుతూ ప్రమాదానికి గురైతే దాని బాధ మనకే,మన కుటుంబానికే అని తెలిపారు.ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రాణాలను పణంగా పెడుతున్న గ్రామీణ వైద్యులకు,వారి కుటుంబ సభ్యులందరికీ వర్తించే విధంగా ₹20 లక్షల విలువైన హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను కోరారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలి




**- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 14(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యలో హర్ ఘర్ తిరంగ యాత్రలో భాగంగా భువనగిరి పట్టణం కన్వీనర్ కట్కామోజు కిరణ్ అధ్యక్షతన స్థానిక జ్యోతిరావు పూలే (జగదేవ్‌పూర్)చౌరస్తా వద్ద జాతీయ జెండాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ...మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీజీ పిలుపు మేరకు రేపు మన స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరుతున్నాం దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు.దేశ విభజన గాయాల స్మృతి దినం ఆనాడు దేశ విభజన ఎవరెవరు సహకరించారు వారి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని,విద్యార్థులు యువకులు, దేశభక్తులుగా భక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని ప్రతి ఒక్క భారతీయుడు భారత దేశంపై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు, ఈ దేశంలో ఉంటూ భారత పార్లమెంట్ సాక్షిగా జై పాలసీన అన్న కుక్కలను తరిమికొట్టే రోజులు అతి త్వరలోనే వస్తాయి అలాంటి దేశద్రోహులను ఆర్.డి తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ప్రజలందరూ దేశ భక్తులుగా మారాలని ఆయన అన్నారు.ప్రతి ఒక్క భారతీయుడు తమతమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,జిల్లా ఉపాధ్యక్షులు జేనపెల్లి శ్యాంసుందర్ రెడ్డి,హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ పట్టణ కో–కన్వీనర్ కానుకుంట్ల రమేష్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,బిజెపి నాయకులు నీలం రమేష్,మరియాల వేణుమాధవ్,యట వెంకటేష్,కొల్లూజు సతీష్,మంగు నరసింహారావు,ఎదగాని సంతోష్,నాకు వినోద్, నాగరాజు,తిరుమలేష్, నగేష్,మల్లయ్య,రాజు తదితరులు ం.

# 50 శాతం సుంకాల వెనుక అసలు కారణం ఇదీ

భారత ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా 50 శాతం మేర భారీ సుంకాలు విధించడం వెనుక బలమైన కారణాలున్నాయని ప్రముఖ రచయిత, మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ తెలిపారు. అందులో ప్రధానమైనది 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు తగ్గించడంలో తన పాత్రను భారత్ గుర్తించకపోవడమేనని ఆయన సంచలన విశ్లేషణ చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిళ్లతో పాటు, ట్రంప్ వ్యక్తిగత అసంతృప్తి కూడా ఈ కఠిన నిర్ణయానికి దారితీసిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వికాస్ స్వరూప్ ఈ విషయాలను వెల్లడించారు. "భారత్‌పై ట్రంప్ ఇంత ఆగ్రహంగా ఉండటానికి మూడు ముఖ్య కారణాలున్నాయి.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి

**%-% బీజేపీ నేతల పిలుపు**



ఆలేరు ఆగస్టు 14 (నిజం చెపుతాం)స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య మరియు ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు ఆలేరు రైల్వే గేట్ నుండి బస్టాండ్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గతంలో స్వాతంత్ర దినోత్సవం రోజున అధికారులు,ప్రజాప్రతినిధులు మాత్రమే జెండా ఆవిష్కరించేవారు.అయితే ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో,ఇప్పుడు ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా ద్వారా జెండా ఆవిష్కరిస్తున్నారు అని తెలిపారు.అంతేకాకుండా స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచి నివాళులర్పించాలని,వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.విభిన్న మతాలు,కులాలు ఉన్నప్పటికీ,భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం భారత్ అని అన్నారు.కార్యక్రమం ప్రారంభంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కో–కన్వీనర్ కామీటికారి కృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి దశరథ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డెమన్ నరేందర్,భోగ శ్రీనివాస్,పట్టణ %ః% మండల ప్రధాన కార్యదర్శులు ఏలగల వెంకటేష్,శేషత్వ అమరేందర్,నాయకులు సుభాష్,బైరీ మహేందర్,వడ్డేపల్లి కిషన్,పంపరి లక్ష్మీనారాయణ,కళ్లెపు యాదగిరి,ఐలి సందీప్,ద్వారపు రమణ,పూల హనుమంత్,గాజుల సారయ్య,కృష్ణమూర్తి,సుక్కరాజు,గడ్డం సందీప్,కోళ్ల సందీప్,గిరిపోయిన పరుశురాములు,శ్రావణ్ కుమార్,రవితేజ,భరత్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా మన గౌరవం ప్రతి పౌరుడు ఎగరవేయాలి



ఆలేరు ఆగస్టు 14 (నిజం చెపుతాం) మన దేశ ఔన్నత్యం,విశిష్టతకు ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగరేయాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల మరియు ఎన్‌సిసి అధికారి దూడల వెంకటేష్ పిలుపునిచ్చారు.ఎన్‌సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా అవగాహన కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా 2022లో కేంద్ర హోం శాఖ ప్రతి ఇంటిపై జెండా ఎగరేయడానికి అనుమతి ఇచ్చింది.గడిచిన సంవత్సరం కూడా భారతీయ పౌరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండా ఎగురవేశారని గుర్తుచేశారు.ఈ సంవత్సరం కూడా గురువారం నుండి ఆగస్టు 15 వరకు తమ ఇళ్లపై జెండా ఎగురవేసి,ఆగస్టు 16న దానిని భద్రపరచాలని సూచించారు.జాతీయ పతాకం మన స్వాభిమానానికి సంకేతం,సార్వభౌమత్వానికి చిహ్నం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మేఘరాజు,సీనియర్ కాడెట్స్ మర్ల సాయి కుమార్,పాము శివ,వినయ్,భరత్,మనోజ్,శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి యూత్ ఐకాన్ ర్యాలీ విజయవంతం చేయండి



మోటకొండూరు: ఆగస్టు 14(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన మండల యూత్ కార్యకర్తల సమావేశంలో మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు మాట్లాడుతూ...ఈ నెల 16వ శనివారం నాడు మన ప్రియతమ నాయకురాలు ఆలేరు అభివృద్ధి ప్రధాత మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మోటకొండూర్ మండల నుండి పెద్ద ఎత్తున యూత్ విభాగం,విద్యార్థి విభాగం,సోషల్ మీడియా విభాగాల నాయకులు బయలుదేరి ఉదయం 09:00 గంటలకు యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వద్దకు సకాలంలో అందరూ రాగలరు.యాదగిరిగుట్టలో వైకుంఠ ద్వారం నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ వరకు 2000 మందితో యూత్ ఐకాన్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ,మండల సెక్రెటరీ జనరల్ ఎర్ర మల్లేష్,కో ఆప్షన్ సభ్యులు యండి బురాన్,ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్,జివిలికపల్లి వెంకటేష్,బొట్ల పాండు, నల్ల జహంగీర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శులు పన్నాల నవీన్ రెడ్డి,దడిగె మధు,సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు,వర్టూర్ యూత్ గ్రామశాఖ అధ్యక్షులు అనివేష్ రెడ్డి,కాటపల్లి గ్రామశాఖ యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,విద్యార్థి విభాగం నాయకులు అంబాల హరీష్,బొట్ల ప్రశాంత్, వంగపల్లి సురేష్,వడ్డెబోయిన శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



తుర్కపల్లి, ఆగస్టు(నిజం చెపుతాం) : నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ దశల్లో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.స్లాబ్ దశ వరకు పనులు జరుగుతున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇప్పటి వరకు బిల్లు పడిందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసుకొని పని పూర్తయిన వెంటనే ఫోటో దిగి అప్లోడ్ చేస్తే సోమవారం మీ అకౌంట్లో డబ్బులు పడతాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిందా అని, వస్తే సన్న బియ్యం ఇస్తున్నారా అని, బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి.**



నేరేడుచర్ల, ఆగస్టు 14 (నిజం చెపుతాం న్యూస్):మున్సిపాలిటీ లో100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 74వ రోజు ప్రోగ్రాం లో భాగంగా గురువారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 04వ వార్డులోని శివాలయం రోడ్ ఏరియా నందు తడి చెత్త %ఃడ% పొడి చెత్త మీద అవగాహనతోటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %ఃడ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై–డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 04వ వార్డులోని శివాలయం రోడ్ ఏరియా నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమభవన సంఘాలు ఏర్పాటు చేయుటకు పిప్మా, ఆర్. పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 04వ వార్డులోని శివాలయం రోడ్ ఏరియా నందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది వార్డులో అమృత్ 2.0 క్రింద వేస్తున్న పైపులైను ను పరిశీలించటం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిషనర్ డవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది,పాల్గొన్నారు

# తక్షణమే స్పందించిన విద్యుత్ అధికారులు



నాగారం ఆగస్టు 14. నిజం చెపుతాం నాగారం మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు 11 విద్యుత్ స్తంభాలు నెలకొరకగా యుద్ధ ప్రాతిపదికన నాగారం మండల కేంద్రంలోని అగ్రికల్చర్ ఫీడర్ నుంచి విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సిబ్బంది పనులు చేపట్టారని ఏఈ ఎన్ మహేందర్ కుమార్ తెలిపారు. విద్యుత్ పరంగా గ్రామములో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి నజీర్, సాబ్ లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, లైన్మెన్ అనంతరావు, అంజయ్య, ప్రైవేట్ హెల్పర్ సురేష్, కాంట్రాక్టర్ పాల్గొన్నారు

# సోమవారం గ్రామంలో 46 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అజయ్హూచ్చయ్య అజిత్ మాలోతు నాగు నాయక్ కర్ణాకర్ వెంకన్న మండలహూమవారం గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు స్కూల్ విద్యార్థులుహూల్గొన్నారు

నేరేడుచర్ల, ఆగష్టు 14(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలంహూసోమవారం గ్రామంలోహూరాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిహూనలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిహూసహకారంతో సోమవారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంజూరైన గ్రంథాలయ భవనం కంప్యూటర్స్ 34 లక్షలు, అంగన్వాడీ భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. 46 లక్షల రూపాయల పనులకు గురువారం నేరేడుచర్లహూమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీముద్దీన్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అజయ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులుకృష్ణ రావుహూజ్జి దోరేపల్లి రవి గోపి

# ఘనంగా ముత్యాలమ్మ పండగ సంబరాలు

**- బోనమెత్తిన గంట వారి గూడెం గ్రామం మహిళలు..**

నేరేడుచర్ల, ఆగష్టు 14(నిజం చెపుతాం న్యూస్):శ్రావణమాసంలో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ పండగను గురువారం నేరేడుచర్ల మండలంలోని గంటవారిగూడెం గ్రామంలో ప్రజలంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామంలోని ముత్యాలమ్మ వద్దకు మహిళలు బోనాలు ఎత్తుకు వెళ్లగా గ్రామస్తులు గొర్రెపోతులను అమ్మవారికి సమర్పించారు. అలాగే నైవేద్యంతో పాటు పట్టువస్త్రాలను సమర్పించి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండ్ల శ్రీనివాస్ రావుల సత్యం ఆకుల జగతయ్య రావుల రాజు బొమ్మిశెట్టి నాగరాజు నర్సింగోజు మదనచారి బొమ్మిశెట్టి రామకృష్ణ ఎల్లావుల పుల్లయ్య యువకులు పాల్గొన్నారు.



# హుజూర్‌నగర్ లో ముత్యాలమ్మ జాతర పనులకు శ్రీకారం

హుజూర్ నగర్ ఆగస్టు 14 నిజం చెపుతాం న్యూస్ సల్లకుండ ఎత్తే కార్యక్రమం ప్రారంభంహుజూర్ నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఈనెల 17(ఆదివారం), 18(సోమవారం) తేదీల్లో జరపాలని సోమవారం ముత్యాలమ్మ జాతర కమిటీ నిర్ణయించిన విషయం తెలిసిందే గురువారం పట్టణంలో సల్లకుండ ఎత్తే కార్యక్రమం ద్వారా ముత్యాలమ్మ జాతర పనులను శ్రీకారం చుట్టారు. స్థానిక రామాలయం వద్ద ఉన్న బొడ్రాయి వద్ద జాతర కమిటీ నిర్వాహకులు కొబ్బరికాయలు కొట్టి సల్లకుండ పనులు ప్రారంభించారు. గురు, శుక్ర శని వారాలలో 3రోజులపాటు హుజూర్ నగర్ పట్టణము లోని ప్రతి ఇంటికి వెళ్లి అమ్మవార్లకు బోనాలు కానుకలు స్వీకరిస్తారు17న ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లికి18న సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లికి 21న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారిలి ఉత్సవాలు జరగనున్నాయి. పట్టణ ప్రజలందరూ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు %ఈ కుల పెద్దలు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# హర్ ఘర్ తిరంగా.

శేరిలింగంపల్లి, ఆగస్టు 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హర్ ఘర్ తిరంగా ర్యాలీ లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఐక్యాల్టరంగా కార్యక్రమం లో భాగంగా కూకట్ పల్లి బీజేపీ రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ జేఎన్టీయూ సర్కిల్ వద్ద నుండి కూకట్ పల్లి బీజేపీ కార్యాలయం వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీలో వడ్డేపల్లి రాజేశ్వర రావు మరియు ఇతర బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.



# హిందూ ఐక్యవేదికగా తిరంగా ర్యాలీ

నేరడిగొండ ఆగస్టు 14,(నిజం చెపుతాం) నేరడిగొండ మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకంతో ప్రదర్శన చేయడం జరిగింది .ఈ కార్యక్రమంల విహెచ్ పి బజరంగ్ దళ్ కార్యకర్తలు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ , బిజెపి మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ , విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి , సామాజిక కార్యకర్త మాజీ వార్డు సభ్యులు సాబ్లే సంతోష్ సింగ్ ,బీజేపీ సీనియర్ నాయకులు గాదె శంకర్ , సోలంకి సాయి , లింగం సంతోష్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంనగర్ వాహనదారులు జర గుంతలతో జాగ్రత్త





శేరిలింగంపల్లి,ఆగస్టు 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ ముందు గచ్చిబౌలి రోడ్డుకు అనుసంధానం అయ్యే ఈ రోడ్డు గుంతలమయం అయ్యి నీటితో నిండి ప్రమాదకరంగా ఉన్నాయి. అలాగే ఈ రోడ్డు ఐటీ పరిశ్రమలకు వెళ్లే ముఖ్యమైన రహదారికూడా, ఈ రోడ్డుకు పక్కనే చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఉంది ఈ పరిసరాలలో ఈ విధమైన గుంతల రోడ్లలో ప్రయాణికులు, కాలనీవాసులు వాహనదారులు, చాలా ఇబ్బందులకుగురి అవుతున్నారు. కావున ప్రభుత్వం అధికారులు గానీ లేదా కార్పొరేటర్ గాని చొరవ తీసుకొని వెంటనే ఆ రోడ్డు యొక్క మరమ్మత్తుల పనులు వెంటనే చేపట్టాలని కాలనీవాసులో, స్థానికులు వాళ్ళ భాషలో వ్యక్తం చేశారు. గుంతలు వల్ల గర్భిణీ స్త్రీలు లేదా బైక్ మీద వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుపుకొచ్చారు. అక్కడ ముఖ్యమైన విషయం ఈ రోడ్డు లో చాలామంది రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్న వాళ్లని ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఈ రోడ్డు లో నియమించి రాంగ్ రోడ్ రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నాము.

# వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోండి కురుస్తున వర్షలథో జాగ్రత డాక్టర్ విజయ్



నిజం చెపుతాం ఆగస్టు 14 కల్వకుర్తి ఉ రుకొండ మండల్ జాగ్రతవర్షాకాలం అనగానే సాధారణంగానే ఆరోగ్యం మీద ప్రభావం చూపుతోందని కల్వకుర్తి లైఫ్‌కేర్ హెల్త్ సెంటర్ ఫార్మకాలజీ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. మిగతా సీజన్ కంటే వర్షం సీజన్ ఆరోగ్యం మీద చాలా ప్రభావం చూపుతుందని, ఎందుకంటే మనం అక్కడ ఇక్కడ వాడకుండా వదిలేసిన వాటర్ ట్యాంక్స్, పూల కుండీల్లో నీరు అధికంగా నిల్వ ఉండడం ద్వారా.. డెంగ్యూ మలేరియా వంటి వైరల్ ఫీవర్స్ వస్తాయని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు ఇంటితోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మిగతా కాలాలతో పోలిస్తే వర్షాకాలం హెల్త్ సమస్యలు అధికంగా వచ్చే అవకాశం ఉందని, మరి ముఖ్యంగా మహిళలు ఫంగల్ ఇన్ఫెక్షన్ బారిన పడకుండా.. తగు జాగ్రత్తలు తీసుకుంటూ.. పరిసరాలను ఇంటిని పరిశు భ్రంగా ఉంచుకోవాలని.. తీసుకునే ఆహారం,నీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు విజయ్ కుమార్ చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్సనల్ హైజిన్ పాటించడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని అన్నారు.ఈ వర్షాకాలంలో తడి అధికంగా ఉన్న నేపథ్యంలో వేసుకునే దుస్తుల ద్వారా కూడా దురద చర్మవ్యాధులు అధికంగా వచ్చే ఆస్కారం ఉంటుందని, అధిక వర్షాల నేపథ్యంలో సూర్యలక్ష్మి రాకపోవడం తద్వారా లో ఎండకపోవడం.. ఏమైతేదిలే అనే నిర్లక్ష్యంతో తడి దుస్తులు ధరించడం ద్వారా కూడా పొంగల్ ఇన్ఫెక్షన్ కాకుండా..చర్మ వ్యాధులు కూడా వస్తాయని, వర్షాకాలంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు కోరుతున్నారు.

# డిప్యూటీ డిఏ%హెచ్ఓ అంజన ని వెంటనే సస్పెండ్ చేయాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (నిజం చెపుతాం)డిప్యూటీ డిఎంహెచ్ఓ అంజన ని వెంటనే సస్పెండ్ చేయాలి" నిజామాబాద్ జిల్లా లో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్.కలెక్టర్ కార్యాలయం వద్ద చంద్రశేఖర్ కాలోని పిహెచ్సీ ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి.నూర్జహాన్ మాట్లాడుతూ సమస్యలు ఉన్నాయని చెప్పడానికి డిఎంహెచ్ఓ కార్యాలయానికి వెళ్తే ఈ టైంలో మీరు రావద్దు సాయంత్రం నాలుగు గంటల తర్వాత రావాలి ఆశా వర్కర్లు డ్యూటీలో ఉండాలి అనేది చెప్పారు.బాధలు ఉన్న ఇబ్బందులు ఉన్న అధికారుల వేధింపులు ఉన్న చెప్పుకోవడ అనేది చర్చ జరిగింది ఒక ఆశా వర్కర ( శోభ) పట్ల డిప్యూటీ డిఎంహెచ్ఓ అంజన మేడం వైఖరి మార్చుకోవాలని అన్నం కానీ డిఎంహెచ్ఓ ఆశాలు గాజులు పెట్టుకోవద్దు,లిప్టిక్ గూడ పెట్టుకోవద్దు,మీకు రూల్స్ తెల్వదా అని బెదిరించారు.అదనపు కలెక్టర్ కి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్పారు.చర్చలు జరిపే వరకు విధులను చేయలేము అని అదనపు కలెక్టర్ కి వివరించడం జరిగింది.చంద్రశేఖర్ కాలనీ ఏరియాలో 13- 8- 2025 నాడు డెంగ్యూ కేసు వచ్చింది శోభ సర్వే చేయడం జరిగింది. 13/8/25/ నాడు సబ్ సెంటర్లో ఇమినేషన్,హెల్త్ క్యాంపు జరిగింది.సర్వేలో ఉన్నప్పుడు ఏరియాకి డాక్టర్ అంజన మేడం రావడం జరిగింది.డెంగ్యూ కేసు ఇంటి వద్దకు తీసుకొని ఆశ వర్కర్ శోభ తీసుకెళ్లింది.అప్పుడు మేడం జనం ముందు లిప్టిక్ ఎందుకు పెట్టుకున్నావు అని,శోభ కు తిట్టడం జరిగింది మరియు సరళ మేడంకి మీ అంగన్వాడి కేంద్రం వద్ద హెల్త్ క్యాంపు వద్ద ఇమినేషన్ లో సరళ మేడమ్ కి మీ ఆశ పబ్లిక్ ముందు మీ ఆశ లిప్టిక్ ఎందుకు పెట్టుకుంది.చాలా ఇన్సల్ట్ గా మాట్లాడడం జరిగింది.ఇది తన పర్సనల్ విషయం అడగడం సరైనది కాదని ఆశా వర్కర్ ఇంటికెళ్లి చాలా విడిచింది.బాధాలనిపించింది.ఏడ్చింది అధికారులు తోటి మహిళా అని కూడా ఆలోచించకుండా ఆమె పట్ల జనంలో అనడం ఇబ్బంది అనిపిస్తుంది.పర్సనల్ విషయాలలో కూడా జోక్యం చేసుకోవడం సరైనది కాదని ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని ఆమెపై చర్య తీసుకోవాలని కోరుతున్నాము.లేనియెడల ఆమెపై చర్య తీసుకోకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో శోభ,సిహెచ్ నర్స,స్వప్న,మా దేవి,కవిత పద్మ,లలిత,సుమలత,అనిషా బేగంహనీఫా,లావణ్య,సునీత.పాల్గొన్నారు.



# ఐటీడీఏ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

జన్నారం,ఆగస్టు 14,(నిజం చెపుతాం న్యూస్) ఉట్నూర్ నందు ఐటీడీఏ ఆధ్వర్యంలో కుమురం సూరూ ఆదిమ కొలం సాంస్కృతిక కళాకారులు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను గోండి, కొలాం తెలుగు భాషలతో పాటల రూపంలో వారి వారి గ్రామాలలో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో తాగునీరు కొత్త నీళ్లు,పాత నీరు ,కలుషితం అయిన నీళ్లు తాగడం వల్ల జలుబు,జ్వరాలు లాంటి అనేక రకాల రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఐటిడిఏ పీఓ మేడం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపెద్దలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిమ కొలం కుమురం సూరు వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది.పరిశుభ్రత పాటించాలని రోగాలకు దూరంగా ఉండే విధంగా చూడాలని గ్రామ పెద్దలకు అమ్మలకు అవ్వలకు వారి వారి భాషలలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ



కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు ఆదిమ కొలం సాంస్కృతిక సంఘం ప్రధానకార్యదర్శి సిడం భీంరావు,మెంబర్ సభ్యులు సిడం దేవురావు,సిడం రామారావు,ఆత్రం గంగారం కొడప,మెహారాజ్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# మహనీయుల చిత్రపటాలు అందజేత

నాగారం ఆగస్టు 14. నిజం చెపుతాం... నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సంపేట వీరభద్రం మరియు వారి కుమారుల సహకారంతో స్వచ్ఛందంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి మహనీయుల చిత్రపటాలను కార్యదర్శి అరుణ్ కుమార్ కు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామానికి తన వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం వారిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాక లింగమల్లు,దేవరకొండ నవీన్, రావుల వినయ్,జానయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్ నాగరాజు,గణేష్,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



# శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపణ**
**- ప్రభుత్వనిబంధనలు పాటించని శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్**
**- సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ అందించిన మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడిపోల్ రాజ్**
**- శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్ పై చర్యలు తీసుకుంటానని ఎంఈఓ హామీ**



భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెపుతాం న్యూస్) నాకుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు విరుద్ధంగా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిగా వాళ్లు అధిక ఫీజు లను వసూలు చేస్తున్నారని పేద మధ్యతరగతి కుటుంబాలకు అధిక భారంగా మారుతుందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన ఎంఈఓ రమాదేవికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్లే గ్రౌండ్ కూడా లేదని ఎమర్జెన్సీ సంబంధిత అగ్నిమాప ఎక్యుమెంట్స్ కూడా లేవని ఇంత నిర్లక్ష్యంగా ఏజెన్సీలో ప్రైవేట్ స్కూళ్ల నిర్వహణ ఏంటని ఆయన ప్రశ్నించారు విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ నిరుపేద పిల్లలకు 25% రాయితీ కల్పించాలని అది ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు ఏజెన్సీ విద్యార్థులవిద్య పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఏజెన్సీ విద్యను మెరుగుపరచాలని ప్రవేట్ స్కూల్లో అధిక ఫీజుల దోపిడిని నియంత్రించాలని విద్యా శాఖకు సపరేట్గా ఒక మంత్రి నియమించి జరుగుతున్న అన్యాయం పట్ల స్పందించాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటువిద్యాసంస్థలు దోపిడిని అరికట్టాలని ఎస్సీ ఎస్టీ నిరుపేద విద్యార్థులకు రాయితీ కల్పించాలని ప్రైవేట్ విద్యాసంస్థల నిర్లక్ష్యాన్ని విడనాడాలని ఆయన తెలిపారు సరైనటువంటి వసతులు లేకుండా అంగు ఆర్భాటాలతో ఆకట్టుకుని కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆయన వాపోయారు ఈ విషయం పట్ల ఎంఈఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని ఆయన అన్నారు స్థానిక ఎంఈఓ శ్రీవిద్య ప్లే కిడ్స్ యాజమాన్యంపై చర్యలు చేపట్టని పక్షంలో ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఎంఈఓ స్పందించి ఇట్టి సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా సభకు ఎస్పీ బి.రోహిత్ రాజ్ ఐపీఎస్ కు ఆహ్వానం

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జిల్లా ఎస్పీ కార్యాలయం నందు తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టిజెయంయు) జర్నలిస్టుల జిల్లాసభను రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఉత్తర్వుల మేరకు 23.8, 2025 వ తేదీన భద్రాచలం చర్ల రోడ్డు గిరిజన అభ్యుదయ భవనంలో నిర్వహిస్తున్న సందర్భంగా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమల శంకర్ ,భద్రాచలం డివిజన్ అధ్యక్షులు కనకం శ్రీమన్నారాయణ, మరియు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్ ఐపీఎస్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో (టీజేయంయు) జిల్లా నాయకులు సామల ప్రవీణ్ ,ఫాల్గుణ,కత్తి బాలకృష్ణ ,రమేష్, అపర్ణ, పాల్గొన్నారు.



# చర్ల భద్రాచలం ఇసుక లారీల వల్ల రోడ్డు ధ్వంసం పట్టించుకోని ఎమ్మెల్యే- రేగా కాంతారావు.

భద్రాచలం ఆగస్టు 14(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణానికి పరిమితమైన స్థానిక ఎమ్మెల్యే కి నియోజకవర్గం లోని సమస్యలు యలా కనపడతాయి..?భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వల్ల రోడ్లు ధ్వంసం అయితే పట్టించుకొని ఎమ్మెల్యే..మా ప్రభుత్వంలో వచ్చిన నిధులతో కరకట్ట తెచ్చింది మేమైతే.పట్టాలు కప్పెది-గప్పాలు కొట్టేధి మీరు.భద్రాచలం నియోజకవర్గానికి నువ్వు చేసిన అభివృద్ధి యేమిటో చెప్పాలి.ఆరు గారెంటీల పేరుతో 120 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా సవ్యంగా అమలు చేయని రేవంత్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మభ్య పెట్టి ప్రభుత్వం లోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు.ప్రజలను, విద్యార్థులను, వెనుకబడిన వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ముక్కు నేలకు రాసి సబ్బండ వర్గాల ప్రజలను క్షమాపన అడగాలి.యక్కడ చూసిన గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ విద్యార్థుల సమరక్షణ పట్టించుకోని ప్రభుత్వం.అబద్దాలు ప్రచారం చేయటం లో కాంగ్రెస్ యూనివర్సిటీ గొప్పది.తాలిపేరు ఎడమ కాలువ గండిపడి ఆఖరి ఆయకట్టవరకూ నీరు అందడం లేదు. పంటలకు నీరు ఇచ్చే దిక్కులేదు కాంగ్రెస్ ప్రభుత్వం లో. భద్రాచలం పట్టణ అభివృద్ధికి ఆనాడు కలకట్ట సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కు నిధులు కేటాయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం,వేసిన శిలాఫలకాల పక్కన శిలాఫలకాలు వేసి. మేమే చేస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉంది, కరకట్ట రిటైలింగ్ వాల్ కూలి పోతే పట్టించుకునే దిక్కులేదు,తెలంగాణకు శ్రీరామరక్ష బి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ మాత్రమే అని అన్నారు.ఈ పాత్రికేయ సమావేశంలో నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం ప్రేమ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, దుమ్ముగూడెం మండల నాయకులు రావులపల్లి పృథ్వి, యువజన నాయకులు కీసర యువరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు అయినాల రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు రావూరి రవి కిరణ్, తూతిక ప్రకాష్, మణుగూరు మండల కో కన్వీనర్ నూకారపు రమేష్, ప్రభు కుమార్ తదితరులు ఉన్నారు.



# రేగా కళ్ళుండి చూడలేని కబోదివా...!

**- ఖండించిన మండల కాంగ్రెస్ పార్టీ**




భద్రాచలం ఆగస్టు 14 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నికి చేసిందేమీ లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రేగా కాంతారావు నీవు భద్రాచలం నియోజకవర్గం గురించి కాంగ్రెస్ పార్టీ గురించి ఎమ్మెల్యే పనితీరు గురించి మాట్లాడే అర్హత మీకు లేదని జిల్లా అధ్యక్షులుగా ఉండి ప్రభుత్వ చీఫ్ విప్ గా ఉండి తినపాక నియోజకవర్గం లో అక్కడ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన మీకు బుద్ధి రాలేదని మండల కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచలం గురించి ఏరోజైనా ముఖ్యమంత్రి పట్టించుకున్న చరిత్ర ఏదైనా ఉంటే చెప్పమని సవాల్ చేస్తున్నాం 100 కోట్లు తర్వాత 1000 కోట్లు చెప్పి భద్రాచల ప్రజలకు సున్నా చూపించిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించే ప్రశ్నించారు భద్రాచలం మునిగిపోతా ఉంటే కరకట్ట కట్టకుండా ప్రజల్ని మభ్యపెట్టడానికి కేవలం కాగితాలకే పరిమితం చేసిన కరకట్ట నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తీసుకొచ్చి కరకట్ట నిర్మాణ పనులు కరకట్ట విస్తరణ అప్రోచ్ కోసం 100 కోట్లు నిధులతో అభివృద్ధి చేపడుతున్న మీకు కళ్ళు కనబడట్లేదా అని ప్రశ్నించారు రామాలయం అభివృద్ధికి 63 కోట్లు నిధులు తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు ట్రైన్స్ ద్వారా అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీకు కనిపించట్లేదా భద్రాచలం ఎమ్మెల్యే గురించి గానీ కాంగ్రెస్ పార్టీ గురించి గానీ మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. పినపాక నియోజకవర్గం లో ఉన్న ఇసుక ర్యాంపులు భద్రాచలంలో లేవని మీ నియోజకవర్గంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఇసుక దందా చేసిన ఫలితంగానే అక్కడ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిమిమ్మల్ని ఇంటిదారి పట్టించారు భద్రాచలం గురించి కాంగ్రెస్ పార్టీ గురించి ఎమ్మెల్యే గురించి మాట్లాడితే ప్రజలు ఉరికిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ బొంబోతుల రాజీవ్ భీమవరపు వెంకటరెడ్డి నర్రా రాము అరికల తిరుపతిరావు పెద్దినేని శ్రీనివాస్ చింతాడు చిట్టిబాబు బొల్లినేని ధర్మారావు చేగొండి శ్రీనివాసరావు పుల్లగిరి నాగేంద్ర గాడి విజయ్ మాచినేని భాను ఆకుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాలు కురుస్తున్నాయి అప్రమత్తంగా ఉండాలి

**-ఐటీడీఏ పీవో**



భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజన గ్రామాలలో భారీ వర్షాల నేపథ్యంలో మారుమూల ప్రాంత గిరిజనులందరూ అప్రమత్తంగా ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి మీ పిల్లలను వాగులు వంకల వైపు వెళ్లకుండా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.గోదావరి వరదల ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలో అక్కడ నివసిస్తున్న గిరిజన ప్రజలు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని, భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి ప్రాంతాలకు వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని అన్నారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల కూడా దాటడానికి సాహసించకూడదని,తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని కాచి వడబోసిన మంచినీటినే తాగాలని, పరిసరాల ముందు నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని, విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రసవం సమీపించిన గిరిజన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల పట్ల హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు ఎవరు వారి ఇన్స్టిట్యూషన్ పరిధిలోని వాగులు వంకలకు వెళ్లకుండా చూడాలని మరియు ఇన్స్టిట్యూషన్లలో పరిశుభ్రత పాటించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# బోనకల్ మండల ప్రజలకు విద్యుత్ శాఖ వారి హెచ్చరిక

**- విద్యుత్ శాఖ ఏ.ఈ టీ.మనోహర్**



బోనకల్ ఆగష్టు 14: బుదవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పాటు రానున్న రెండు రోజుల్లో కూడా వర్షాలు తీవ్రంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వారు తెలియజేస్తున్న క్రమంలో ప్రజలు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విద్యుత్ శాఖ ఏఈ టి మనోహర్ తెలియజేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ భూములలో రైతులకు సంబంధించిన కరెంట్ మోటార్లు, స్టార్టర్స్ తడిసివుంటాయి.సర్వీసెస్ వైర్స్ డామేజెస్ అవుతాయి. స్తంబాలు ఒరిగిపోయి విద్యుత్తు లైన్స్ కిందకు వేలాడి ఉండడం లేదా తెగిపోయి ఉండటం గాని జరగవచ్చు. కావున అటువంటి వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయకండి. అందువలన విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలాగే మీ ఇంటికి సంబందించిన సర్వీస్ వైర్లని కాని, వాటితో వెలాడే జి ఐ వైర్లను గాని ముట్టుకోవద్దు అదేవిధంగా తడి బట్టలు ఆరేసుకునేందుకు ఇనుప తీగల స్థానంలో ప్లాస్టిక్ వైర్లను వినియోగించుకోగలరు. కరెంట్ స్తంభాలను కానీ,ఇనుప స్తంభాలను కానీ, లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ, ముట్టుకొనే ప్రయత్నం చేయకండి. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు కానీ, వాహనాలలో ప్రయాణించేటప్పుడు గాని రోడ్లపై స్తంభాలు విరిగిపడి ఉండటం లేదా తీగలు తెగిపడే ఉండడం కానీ జరుగుతూ ఉండవచ్చు. కావున జాగ్రత్తగా చూసి ప్రయాణించగలరు. అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకండి. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది... దయచేసి జాగ్రత్త వహించగలరు. ఏదైనా విద్యుత్ ప్రమాద భరితమైన సమస్య వుంటే,తీగలు తెగిపడి ఉన్నా, పోల్స్ పడిపోయిన వెంటనే స్థానిక లైన్ ఇన్స్పెక్టర్ కు కానీ లైన్ మాన్ కు కానీ, సబ్ స్టేషన్స్ కు కానీ, స్థానిక సెక్షన్ ఏ ఈ దృష్టికి కానీ తెలియజేసి, ప్రమాదాలను జరగకుండా నివారించాలని వారు తెలియజేశారు. ఏదైనా విద్యుత్ సమస్య వస్తే స్థానిక విద్యుత్ సిబ్బంది మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని వారు తెలియజేశారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఎస్ ఎన్ డి పి పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 15 (నిజం చెపుతాం) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న %చీణూ% (స్టార్మ్ వాటర్ డ్రెయిన్ ప్రాజెక్ట్) పనులను తుంగతుర్తి రవి పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పీర్జాదిగూడ ప్రాంతంలో ప్రతి సంవత్సరం మాన్సూన్ సీజన్‌లో వరదలు, నీటి నిల్వలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి చేపట్టిన ఎస్ ఎన్ డి పి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలి" అని అన్నారు అలాగే పనులను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే పీర్జాదిగూడ ప్రజలు వరద సమస్యల నుండి విముక్తి పొందుతారని అన్నారు. దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ ఎస్ ఎన్ డి పి అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

తలమడుగు ఆగస్టు 14( నిజం చెపుతాం ప్రతినిధి): తలమడుగు మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన పల్సి బి తాండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించరు మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి బొల్లారం బాబన్న ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్య లో పేదవారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యడం జరిగింది అని వివిధ నిర్మాణ దశల వారీగా నిర్మాణం అయినా అయిన 15 రోజుల్లోనే బిల్లు చెల్లించడం జరుగుతుంది అని లబ్ధిదారులు నాణ్యతతో పనులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు తాండాలో నిర్మాణం లో ఉన్న 12 ఇండ్ల పనులు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు అలాగే కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్ ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయాలు జరగడంతో కుచూలాపూర్ లో ఆయన్ని పరామర్శించి అలాగే పల్సిబి



తండా మాజీ సర్పంచ్ అంగూర్ జాదవ్ ప్రమాదంలో కాలు విరగడంతో వారిని పరామర్శించారు వీరి వెంట మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ ఆత్మ డైరెక్టర్ సల్ల దేవన్న గణేష్ గులాబ్ సింగ్ కళ్యాణ్ రాహుల్ నారాయణ తదితరులు

# అక్రమ కట్టడాలను అడ్డుకునేది ఎవరు?

**-నోటీసులకి పరిమితమైతే చర్యలు తీసుకునేది ఎవరు?**

**- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు**

**- ఈ ప్రజా పరిపాలనలో పరిపాలన ఉందా ?**

**- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు**

**- జి ప్లస్ త్రీ నిర్మాణానికి సహకరిస్తున్న ఎంపీ ఓ సెక్రెటరీలపై చర్యలు తీసుకోవాలి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ లక్ష్మీదేవి పల్లి ఆగస్టు 14 ( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి చుంచుపల్లి అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి మండలంలో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు మండల పంచాయతీ అధికారుల అండదండలతో నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి.. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు పూర్తికావచ్చినాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల అధికారులు. నోటీసులు అందజేశాము అంటూ ప్రత్యక్షంగానే అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారు. నోటీసులు అందజేసిన తర్వాత మరి ఎటువంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలవదా అని అనుకుంటున్న ప్రజలు.గత కొన్ని నెలలుగా నోటీసులు ఇస్తూనే ఉన్నారు. అసలు అక్రమ నిర్మాణాలు జరిగేటప్పుడు పంచాయతీ మండల అధికారులు నిర్మాణ దారులకు నోటీసులు అందజేస్తారు మరి ఎన్ని నోటీసులు అందజేస్తారు. తర్వాత తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అన్నది ఇక్కడ సమస్యగా మారింది. ఎవరు అడిగినా నోటీసులు అందజేశాము అంటున్నారు తప్ప తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఎందుకు తీసుకోలేకపోతున్నారు అంతుచిక్కని ప్రశ్న. అంత పెద్ద భవనం పూర్తి కావస్తుంది అంటే మండలాధికారుల అండదండలు లేవంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలబడుతూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శిలకు కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ లు పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలి అని కోరుతున్న ఆదివాసి నాయకులు ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా ఏం చేస్తున్నట్టు తెలియాల్సిన ప్రశ్న. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణ దారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ఎంపీ ఓ సెక్రెటరీ లపై చర్యలు తీసుకోవాలి నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు. మరి అధికారులు ఈ ప్రజా పరిపాలన ప్రభుత్వంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఎటువంటి చర్యలు చేపడుతారు వేచి చూడాల్సిందే.

# చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి

**- లైఫ్ కోచ్ శ్రీలక్ష్మి రెడ్డి**

**- సత్యసాయిలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం**

సోమాజిగూడ, ఆగస్టు 14(నిజం చెప్తాం): శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025, సోషలైట్ మరియు లైఫ్ కోచ్ శ్రీలక్ష్మి రెడ్డి గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. చేనేత ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని శ్రీలక్ష్మి రెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ఆమె



అన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 18వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 74 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులొ ఉంచారని వివరించారు.

# ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు.

**- బొంబాయి కాలనీ ఎక్సలెంట్ ఈ.ఎం. హై స్కూల్ లో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కృష్ణుని జన్మదినమైన శ్రీ కృష్ణాష్టమి పండుగను బొంబాయి కాలనీ ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను ఉద్దేశించి ప్రిన్సిపాల్ బాను ఖాన్ మాట్లాడుతూ కృష్ణాష్టమి పండుగ మనకు ధర్మం, న్యాయం, మరియు ప్రేమ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది అనీ కృష్ణుడు తన జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కొన్నాడు, కానీ అతను ఎప్పుడూ ధర్మాన్ని వీడలేదు. అతని జీవితం మనందరికీ ఒక ఆదర్శం అనీ పిల్లలకి తెలియజేసారు.అనంతరం చిన్నారులు గోపిక మరియు కృషుణుడి వేశాధరణ లో ఉట్టి కొట్టే కార్యక్రమం తో పాఠశాలలొ పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం లో చైర్మన్ యూసఫ్ కరెస్పాండంట్స్ జే.ఎం ఖాన్, ఖాదర్ ,యకుబ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.



# జమ్ము కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్... 12 మంది మృతి

జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. చోసోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ (కుండపోత వర్షం) కారణంగా సంభవించిన జల ప్రళయంలో 12 మంది మరణించారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో, అధికారులు ప్రముఖ మచైల్ మాత యాత్రను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే మార్గంలో వాహనాలు ప్రయాణించడానికి వీలున్న చివరి

# షాద్‌నగర్‌లో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**- జాతీయ పతాకాల పంపిణీ**

షాద్ నగర్ ఆగస్టు 14 (నిజం చెపుతాం )బీభారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సూచనలతో, షాద్‌నగర్ పట్టణంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ స్టేషన్ రోడ్‌లోని ప్రతి దుకాణానికి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. అసెంబ్లీ తిరంగా యాత్ర ఇన్‌చార్జ్ చెట్ల వెంకటేష్ నేతృత్వంలో, పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ అధ్యక్షతన, ఫరూక్‌నగర్ అధ్యక్షుడు పిట్టల సురేష్ సమక్షంలో ఈ ర్యాలీ జరిగింది.ర్యాలీ మరియు జెండా పంపిణీలో రాష్ట్ర యువ మోర్చా నాయకులు ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మఠం ఋషికేష్, బోయ కురుమన్న, శ్రీనివాస చారి, జంబుల నర్సింహులు, గజ్జల ప్రవీణ్, మంగాదేవి, గుంటి అనిత, బాలరెడ్డి, రంగన్న గౌడ్, కాసోజు శివ, మాల్చాలం రాము, దివిటీ వెంకటయ్య, శివశంకర్, వికాస్, లింగారం సాయి, గుడాల రమేష్, మధు, సురేష్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# మూసి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం గా ఉండాలన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు తవిడబోయిన గిరిబాబు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 15 (నిజం చెపుతాం)రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల రీత్యా ఉప్పల్ నియోజకవర్గం మూసి పరివాహక ప్రాంతం రామంతపూర్ భగయత్ లో పర్యటించి స్థానికులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకొని వారిని అప్రమత్తంగా ఉండవలసిందిగా సూచనలు చేసిన తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సర్వీ మురళి గౌడ్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ , పబ్బోజు బిక్షపతి చారీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టి. ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు కాలనీ వాసులు కాసింగౌడ్, సోమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు.





**- మంత్రులు పొంగులేటి, తుమ్మల**

**- సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్‌లు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ .. జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం లో గరిష్టంగా 125 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనదని తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి పంట నష్టం, ఆస్తి నష్టం లేదా వరద ప్రభావం ఇప్పటివరకు సంభవించలేదని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారని తెలిపారు, ప్రతి గంటకు పరిస్థితిని సమీక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పందన కోసం జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేశామని వివరించారు. జిల్లాలో భద్రాచలంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, పాల్వంచలో ఎస్‌టిఆర్‌ఎఫ్ బృందం, అలాగే కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చాతకొండ పోలీస్ బెటాలియంలో 100 మంది శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వరంగల్ లో వచ్చిన వరదలకు ప్రజలకు సహాయం అందించేందుకుగాను పాల్వంచ ఎస్డిఆర్‌ఎఫ్ బృందం పంపించామని తెలిపారు. అదేవిధంగా రోపులు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, హ్యాండ్ మైకులు వంటి అత్యవసర పరికరాలు జిల్లా మరియు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఫైర్ శాఖ వద్ద 2 బోట్లు, పోలీస్ శాఖ వద్ద 5 బోట్లు %-% మొత్తం 7 బోట్లు జిల్లాలో మోహరించబడి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విపత్తు పరిస్థితులు తలెత్తినా జిల్లా పరిపాలనా యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఓ ఎస్ డి వెంకటరమణ మరియు ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ కోల్డ్ ప్రెస్సుడ్ ఆయిల్స ను కొవ్వనేని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

**- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 15 (నిజం చెపుతాం) మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని కొర్రేముల వద్ద ఉప్పల్ మాజీ కార్పొరేటర్ పోగుల సుగుణ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోవిడ కోల్డ్ ప్రెస్సెడ్ ఆయిల్స్ నీ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బంది సమయస్ఫూర్తితో గర్భిణీ మహిళకు సుఖ ప్రసవం



చౌటుప్పల్,ఆగస్టు14 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామానికి చెందిన గర్భిణీ మీనాక్షికి పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం అందించారు.వెంటనే స్పందించిన 108 సిబ్బంది పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని దండు మల్కాపురం నుంచి చౌటుప్పల్ సి హెచ్ సి కి తీసుకొస్తున్న సమయంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో,కాన్పు చేయాలని గమనించిన ఈఎంటి వినయ్ కుమార్ అంబులెన్స్ లోనే %ఱఅఎవ% తెల్లవారుజామున 3:35 గంటల సమయంలో ప్రసవం చేశారు. మీనాక్షి పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం కోసం సి హెచ్ సి చౌటుప్పల్ కి తీసుకు వెళ్లారు. కాన్పు చేసిన ఈఎంటి వినయ్ కుమార్,పైలెట్ లింగస్వామి లను కుటుంబ సభ్యులు ప్రశంసించారు.


# సామ్రాజ్యవాద అమెరికాకు మోడీ తలవంచొద్దు

**- చెరుపల్లి సీతారాములు మాజీ ఎమ్మెల్సీ,మాజీ కేంద్ర కమిటీ సభ్యులు**




చౌటుప్పల్,ఆగస్టు14(నిజం చెపుతాం):భారత్ పై అమెరికా సుంకాలతో తీవ్ర నష్టం వస్తుందని సామ్రాజ్యవాద అమెరికాకు భారత్ లొంగొద్దని సిపిఎం పార్టీ చౌటుప్పల మండల మరియు మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున జరిగిన సంయుక్త సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడం జరిగింది. సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ అధ్యక్షతన సామ్రాజ్యవాదం పై సెమినార్ సమావేశంలో అమెరికా భారత్ పై వేస్తున్న సుఖాలకు వ్యతిరేకంగా పోరాడాలని చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. అమెరికా 50% సుంకాలను మోపిందని ఇప్పటికే ఎగుమతులు పడిపోయాయని అన్నారు. సుంకాల భారంతో విదేశాల్లో భారతీయ వస్తువులు ఎక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని అన్నారు. దీంతో కొనుగోలు లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అమెరికా సుంకాలతో ఐటీ పరిశ్రమ పడిపోయిందని అన్నారు. కు ఎగుమతి చేసే వస్తువుల పై 50% సుంకాలు విధిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. కానీ అమెరికా నుంచి భారత్ కు దిగుమతి అయ్యే వస్తువులపై జీరో సుంకాలు ఉండాలంటూ మోదీ ప్రభుత్వం పై ట్రంప్ ఒత్తిడి తెస్తుందని విమర్శించారు. అమెరికా ఆంక్షలు విధిస్తుంటే మోదీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఇది దేశానికి అవమానకరమని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగిపోవడం సమంజసం కాదని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, అంతటి అశోక్, తడక మోహన్, ఆదిమూలం నందీశ్వర్, కొండె శ్రీశైలం,శ్రీను, బాత రాజు దశరథ, పొట్ట శ్రీను, భావనలపల్లి స్వామి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశం, ఎండి రేష్మ, సుదర్శన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో ప్రాణ నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు






**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

రామగుండం ఆగస్టు 14, (నిజం న్యూస్)వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల.భారీ వర్షాల నేపథ్యంలో.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు,యూరియా నిల్వల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి. వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణ రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు,డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి,ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు.వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు,దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు.మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు,చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు,వంతెనలను మూసి వేయాలని అన్నారు.పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని,అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు.రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని,ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారుఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇల్లు కూలిపోయిన బాధితులకు సరుకులు అందించిన చైర్మన్





జడ్చర్ల ఆగస్టు 13, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ 17వ వార్డులో భారీ వర్షానికి ముగ్గురి ఇండ్లు కూలిపోయిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికిమరియు మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింలు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే ఎమ్మెల్యే గారు మరియు మున్సిపల్ చైర్మన్ గారు స్పందించి పై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి అత్యవసరంగా కావలసిన బియ్యం, కిరాణా సరుకులు అందించి ధైర్యం చెప్పారు.కూలిపోయిన ఇళ్లను పరిశీలించిన పుష్పలత నర్సింలు గారు, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలంటూ ఎమ్మార్వోతో మాట్లాడారు. అలాగే వర్షం వల్ల కొట్టుకుపోయిన 15 ట్రాక్టర్ల ఇసుకను ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి ఉచితంగా అందించాలని సూచించారు.బాధితులు కోనేటి కుటుంబం పట్ల ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని, పుష్పలత గారిని ఆప్యాయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జన పల్లి అనిరుధ్ రెడ్డి %డ% మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి లో బీజేపీ పార్టీ నూతన జిల్లా కమిటీ ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 14: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిఎంఎస్ కార్యాలయంలో బిజెపి పార్టీ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ 20 మందితో బిజెపి పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ని రాష్ట్ర అధ్యక్షుడు నియమించడం జరిగింది. ఆరుగురు ఉపాధ్యక్షులు, ముగ్గురు జనరల్ సెక్రెటరీలు, ఐదుగురు జిల్లా సెక్రెటరీలు మీడియా కోఆర్డినేషన్ ఆఫీస్ బాయ్ 20 మంది సభ్యులతో జిల్లా కమిటీగా ఎన్నిక చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ నాయకుల పేర్లు చెప్పి కొంతమంది పాతకాలంలో కళాశాల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారు. వారు ఎవరైనా ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అని వారు అన్నారు. అనంతరం జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి తిరుపతిరెడ్డి, మోరె రవీందర్ రెడ్డి, వేషాల సత్యవతి, పూదోట స్వరూప, శ్యామల మధుసూదన్ రెడ్డి, గొర్రె శశికుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీగా దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, తాటికొండ రవి కిరణ్, డిస్ట్రిక్ సెక్రెటరీగా రాజేందర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, వేణు, జిట్టబోయిన సాంబయ్య, ఆఫీస్ సెక్రటరీ తిరుపతి సోషల్ మీడియా ఇన్చార్జి దుగ్యాల రామచంద్రరావు మీడియా కవరే జ్ మనీందర్ ఐటీ ఇన్చార్జి వేణు రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డికి రాష్ట్ర కమిటీ సభ్యులకు అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ పదవి మాకు ఇవ్వడంతో మా మీద మరింత భారం పెరిగింది బిజెపి పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికి మేము మా వంతుగా పాత్ర పోషించి మా నాయకులను కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇస్తున్నాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100 శాతం మంజూరు..



రామగుండం ఆగస్టు 14, (నిజం న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలి. గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్. నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100 శాతం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,సెర్ప్ కార్యక్రమంలో.. భాగంగా మహిళా సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని, కలెక్టర్ ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు ఎన్.పి.ఏ కాకుండా 100 శాతం రుణ చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారుఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో మహిళా సంఘాల సభ్యులు ఉంటే ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయల రుణం అందించాలని,ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆగస్టు 26 న, విదేశాలలో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో టామ్ కామ్ ద్వారా, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా మహిళా సంఘాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. న్యాక్ ద్వారా..సినిమా రంగంలో సినిమా ఫోటోగ్రాఫీ, డబ్బింగ్ వాయిస్ ఓవర్,సౌండ్ రికార్డింగ్,నిర్మాణ రంగంలో ఫిట్టర్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని,వీటికి ఆసక్తిగల యువతను గుర్తించి వారికి శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను గెలిపించడమే ఝాన్సీ,యశస్విని రెడ్డి లక్ష్యం

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య**



తొర్రూరు టౌన్ ఆగస్టు 14(నిజం చెప్పుతాం)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా చేయడమే ఝాన్సీ యశస్విని రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు నాయకులను ఝాన్సీ యశస్విని రెడ్డిలు గుర్తిస్తారని అన్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రచారం చేయాలని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఎలా గెలిపించారో రాబోయే ఎన్నికల్లో వారు కష్టపడి కార్యకర్తలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసమే నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవలందించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఝాన్సీ యశస్విని రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ జెండాకు అండగా ఉన్నారని, అన్నారు. పాలకుర్తిలో 40 ఏళ్ల చరిత్రను తిరగరాసిన వ్యక్తులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ కోసం ఎంతమంది బలైన కాంగ్రెస్ పార్టీ గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చి లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశాడని అన్నారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, నాయకులు అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, గోపి నాయక్, సురేందర్ నాయక్, పరశురాములు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సినీఫక్కీలో దారి దోపిడీకి పాల్పడిన దొంగలను పట్టుకున్న పోలీసులు

జడ్చర్ల ఆగస్టు 13, (నిజం చెపుతాం) దారి దోపిడికి పాల్పడిన దొంగలను పట్టుకున్న పోలీసులు డెబ్బయి రెండు వేల రూపాయలను రికవరీ చేసి దుండగులను రిమాండ్ తరలించా మన్న మహబూబ్ నగర్ డిస్పీ వెంకటేశ్వర్లు. ఈ నెల 7వ తేదీ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో మద్యం దుకాణం లో మేనేజర్ గా పనిచేస్తున్న రోహిత్ రెడ్డి అనే వ్యక్తి దుకాణం మూసేసిన తర్వాత ఏనుగొండ వెళ్లేందుకు వెళ్తుండగా అప్పటికే ఆయన పై నిఘా వేసిన మహబూబ్ నగర్ పట్టణం వీరన్న పేటకు చెందిన మూలింటి బాలాజీ, మూలింటి రవితేజ లు నక్కల బండ తండా సమీపంలో కళ్లలో కారం పొడి చల్లి దాదాపు లక్ష యాభై వేల రూపాయలు ఎత్తు కెళ్ళినట్లు తెలిపారు. పిర్యాదు అందుకున్న జడ్చర్ల సి ఐ కమలాకర్ వాహనాల తనిఖీలు చేపట్టి అనుమానాస్పదంగా కనిపించని వారిని విచారించగా చోరీ వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. నిందితుల దగ్గర డెబ్బయి



రెండు వేల రూపాయలు ఒక సెల్ ఫోన్ రికవరీ చేసినట్లు తెలిపారు. రాబడి జరిగిన నాలుగు రోజుల్లో నిందితులను పట్టుకున్న పోలీసులను అభినందించిన డీఎస్పీ. వెంకటేశ్వర్లు

# ఆగస్టు 17 న, అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్సు

రామగుండం ఆగస్టు 14, (నిజం న్యూస్) సమస్త గోదావరిఖని, పెద్దపెల్లి,కరీంనగర్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా,మన గోదావరిఖని డిపో నుండి,ఆగస్టు 17వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు అరుణాచలం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయనైనది.ఈ యాత్రలో భాగంగా.. కాణిపాకం, అరుణాచలం,వేలూరు గోల్డెన్ టెంపుల్,విష్ణు కంచి, శివకంచి,అలంపూర్ జోగులాంబ క్షేత్రాలను దర్శనం చేసుకొని,మళ్లీ తిరిగి ఆగస్టు 21 నాడు తిరిగి రావడం జరుగుతుంది.ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరు.చార్జీ పెద్దలకు 5,600 రూ.పిల్లలకు 4,400 రూ.మరిన్ని వివరాలకు సంప్రదించండి.. సెల్ 7013504982, 9032633273.




# వర్షం తో నిండియోయినా జడ్చర్ల గర్ల్స్ హై స్కూల్ ఉర్దూ మీడియం

జడ్చర్ల ఆగస్టు 13, (నిజం చెపుతాం) గత ప్రభుత్వం హయాంలో కొత్త స్కూల్ బిల్డింగ్ సాంక్షన్ అయిందని చెప్పడం జరిగింది అయినా అప్పట్లో ఏది పని కాలేదు ఇప్పుడున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పాత స్కూల్స్ బిల్డింగ్ లేకుండా అన్ని కొత్త బిల్డింగులు కడతామని హామీ ఇవ్వడం జరిగింది అయినా ఇప్పటివరకు ఎలాంటి పని ప్రారంభం జరగలేదు దయచేసి ఇపౌడన్న గవర్నమెంట్ గర్ల్స్ %ు%బాయ్స్ కాలేజ్ సమీపంలో ఉన్న ఉర్దూ మీడియం గర్ల్స్ హై స్కూల్ బాదేపల్లి స్కూల్ పిల్లలు టీచర్లు పడుతున్న ఇబ్బందులకు దృష్టి పెట్టుకొని త్వరలో ఈ సమస్యని పరిష్కరించాలని కోరుతున్నాం.




# రంగనాయక స్వామి దేవాలయంలో పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు

జడ్చర్ల ఆగస్టు 13 (నిజం చెపుతాం) శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండల పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన పెద్దగుట్ట రంగనాయక స్వామి దేవాలయంలో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడుతున్నాయి. స్వామివారి వార్షిక జాతర కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, హారతులు, అన్నదాన కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ,; జిట్టా వెంకటేష్ . కేతురు బుడ్డన్న స్వామి దర్శనానికి హాజరయ్యారు.తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ %-% "పెద్దగుట్ట రంగనాయక స్వామి దర్శనం ఒక అపూర్వ అవకాశం. శ్రావణ మాసంలో ఇలాంటి ఆధ్యాత్మిక అనుభవం ప్రజల ఆత్మశాంతికి, సమాజ శ్రేయస్సుకు దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.దేవస్థాన కమిటీ ద్వారా భక్తులకోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్లకు నాయకులు ప్రశంసలు తెలిపారు. ఉత్సవాలు పచ్చగా కొనసాగుతున్నాయని, భక్తుల రద్దీ నేపథ్యంలో అన్ని ఏర్పాట్లూ సజావుగా సాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.2





# భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



**-తహశీల్దార్ నాగరాజు.**

బయ్యారం:ఆగస్టు.14.(నిజం చెపుతాం)మండలంలో వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున భారీ వర్షానికి ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు ఏర్పాటు చేయాలని,ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశుసంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చాక చక్యంగా వ్యవహరించాలని మండల తహాశీల్దారు నాగరాజు గురువారం తెలిపారు. బయ్యారం పెద్ద చెరువు మత్తడి ప్రదేశాన్ని పరిశీలించారు.నామాలపాడు వద్ద లోలెవెల్ బ్రిడ్జిని పరిశీలించారు.ప్రజలకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇరిగేషన్ ఏఈ అఖిల,గిర్దావర్ సందీప్ పాల్గొన్నారు.

# జంగిలి లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన స్నేహితులు

రామగుండం ఆగస్టు 14, (నిజం న్యూస్) ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి గ్రామానికి చెందిన జంగిలి లక్ష్మారెడ్డి తండ్రి జంగిలి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో..స్వర్గస్తులైనారు.లక్ష్మారెడ్డితో పాటు,చదువుకున్న తరగతి మిత్రులు ఆయన నివాసానికి వెళ్లి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన తండ్రి మరణం పట్ల గాఢ సంతాపం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా..25 కిలోలరైస్ బ్యాగును అందించారు.ఈ కార్యక్రమంలో బోయిని తిరుపతి,ఆవుల రాజేష్ యాదవ్ యాదవ్,ఏంపల్లి శ్రీప్రవీణ్,గుమ్ముల నర్సయ్య,బొమ్మగాని తిరుపతి,సింగమల్ల లింగయ్య,తోకల వంశీ,చెన్నూరిసత్యనారాయణ,వోడ్నాల కృష్ణ,చిలుకపల్లి సత్యనారాయణ,పెంచికల లింగమూర్తి,మోతె నర్సయ్య,అందే



ముకుందం,పసుపునుటి సత్యనారాయణ పాల్గొన్నారు.ం

# అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలు పట్టుకున్న ఏటూరు నగరం పోలీసులు

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల పరిధి లో ఏటూరు నాగారం వై జంక్షన్ వద్ద గురువారం తెల్లవారుజామున ఏటూరునాగారం ఎస్సైరాజకుమార్, నరేష్ సిబ్బంది తో వాహనాల తనిఖీలు చేయుచుండగా అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు బొలెరో వాహనాలు చెందిన బండి వంశీ , ఆంబోతు విజేందర, గుగులోతు చంద్రు , ధరం సోత్ శీను లపై మరియు వాహనాలపై కేసు నమోదు చేయడం జరిగింది .పశు వులను గోశాల కు తరలించడం జరిగింది. ఏటూరు నగరం ఎస్సై రాజకుమార్ , నరేష్ మరియ పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాబాజీ కానిస్టేబుల్ లు అజయ్, హరీష్, లక్ష్మ నాయక్ లు పాల్గొన్నారు.



# సిద్ధార్థ ఆసుపత్రి మెడికల్ షాప్ పై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు ఆగస్టు 14(నిజం చెప్పుతాం) అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న సిద్ధార్థ ఆసుపత్రి మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డి ఎస్ వెంకన్న నాయక్ కోరారు. ఈ మేరకు పట్టణంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డిఎస్ వెంకన్న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మోకాలి నొప్పితో బాధపడుతున్న తల్లి ధరంసోతు లక్ష్మీని మహబూబాబాద్ లోని సిద్ధార్థ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చూపించానని తెలిపారు.వైద్యుడు మూడు రకాల టెస్టులు చేసి మందులు రాశాడని, ఆ మేరకు ఆసుపత్రిలోనే సిద్ధార్థ మెడికల్ షాపులో రూ. 1000 విలువ చేసే మందులు కొన్నామన్నారు. సదరు మందులపై ఇలాంటి బ్యాచ్ నెంబర్, తయారుచేసిన తేదీ ఇలాంటి వివరాలు లేకుండా ఉన్న మందులు తమకు అంటగట్టారని తెలిపారు. ఎమ్మార్పీ ధరలతో సంబంధం లేకుండా మందులు ఇచ్చారని, తగ్గించాలని కోరినప్పటికీ వినలేదన్నారు. అధిక ధరలకు మందులు ఇచ్చారని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా మరో మారు ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సదరు మెడికల్ షాప్ నిర్వాహకులపై



చర్యలు తీసుకోవాలని, తనకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ....జిల్లాలోని అనేక ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు, మెడికల్ దుకాణాల యాజమాన్యాలు కలిసి సిండికేట్‌గా మారి ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడితే చర్యలు తీసుకుంటామన్నారు.ఎం ఆర్ పి ధరలకంటే మించి ఔషధాలు విక్రయిస్తే వారి నుంచి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగ దారులకు నాణ్యమైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ..

బయ్యారం:ఆగస్టు.14.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు హార్ ఘర్ తిరంగ్ ర్యాలీని మండల కేంద్రంలోని రామాలయం సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడం, చైతన్య పరచడం కోసం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటిపై జెండా ఎగరవేయాలని,ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయేలా హర్ ఘర్ తిరంగ్ ఉ ండాలన్నారు.ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాలతోని భారతదేశాన్ని కాపాడడంలో ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,వన్నం రామారావు,దాసరి క్రాంతి,బీజ్జా కనకయ్య, అడుపు జైప్రసాద్



కురియాల చంద్రయ్య,నద్దునూరి మంగమ్మ,రామ్ నివాస్, దేరంగుల రాంబాబు, చాట్ల లక్ష్మీపతి, బానోత్ శ్రీనివాస్, గుగులోత్ శ్రీనివాస్, లూనావత్ శ్రీనివాస్, రేఖ ఉప్పలయ్య,దారావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్**

మహబూబాబాద్, ఆగస్ట్.14. టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్)కుష్టు వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ చికిత్స అంధించి మహబూబాబాద్ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న లేప్రసి నోడల్ సూపర్ వైజర్స్ కి కుష్టువ్యాధికి సంభంధించిన రికార్డుల నిర్వహణ, రిపోర్టింగ్ పై ఏర్పాటు చేసిన సమావేశములో ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జాతీయ పరిశీలక బృందం జిల్లాను సందర్శించనున్నట్లు సింపుల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో వున్నటువంటి 7 రికార్డులను సక్రమముగా నిర్వహించాలని తెలిపారు కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని పేర్కొంటూ, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము



వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో లెప్రసి ,ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, ఎల్లయ్య, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, నోడల్ సుపెర్వైసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు



మహబూబాబాద్, ఆగస్ట్.14, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ ) జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్/ గర్ల్ గా పనిచేయుటకు పదవ తరగతి ఆ పైన చదివిన అభ్యర్థులకు ఉ ద్యోగవకాశాలను కల్పించుటకు తేది:18.8.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారుఅభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఆసక్తి కల్గిన అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళా కు విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సందర్భంగా పేర్కొన్నారు మరిన్ని వివరాలకు హెచ్.ఆర్ యం.. భాస్కర్ గారిని ఫోన్ నెం. 9398991458 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

# సామాజిక కార్యకర్తకు 'సోషల్ సామ్రాట్' పురస్కారం



ఆలేరు ఆగస్టు 14 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ సామాజిక రంగంలో స్వచ్ఛంద సేవలకు గాను సోషల్ సామ్రాట్ అవార్డు 2025కు ఎంపికయ్యారు.తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అందిస్తున్న ఈ అవార్డులు,79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 17న హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో ప్రదానం చేయబడతాయి.ఈ అవార్డుకు ఎంపికైనందుకు పలువురు గంగదారి సుధీర్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు...

**-పార్టీలోకి ఆహ్వానించిన హరిప్రియనాయక్.**



బయ్యారం:ఆగస్టు.14.(నిజం చెపుతాం)బయ్యారం మండలం జగ్గు తండా గ్రామపంచాయతీలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకీ మండల అధ్యక్షులు తాతా గణేష్ ఆధ్వర్యంలో కొమ్మరాజుల నాగరాజు తన అనుచరులు, ఇతర పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో 65 కుటుంబాలతో చేరారు.పార్టీలో చేరిన వారికి ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో బకాయిలు ఉన్న ప్రతి రైతుకు రుపాయలు 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చి 18 నెలలైనా దానిని పూర్తిగా అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం రెండు పంట సీజన్లలో రైతులకు ఎకరానికి 7,500 రూపాయలు పెట్టుబడి ఇస్తామని హామీ ఇచ్చారు,కానీ రైతులకు ఎకరానికి రూపాయలు 6,000 తగ్గించిన కానీ మొత్తాన్ని అందరి రైతులకు ఇవ్వడంలో విఫలమయ్యారు.వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 సహాయ యొక్క భవితవ్యం ఏమిటో తెలియదు,మహిళలకు నెలకు 2,500రూపాయలు సహాయం,పేద కుటుంబాలలోని ఆడపిల్లల పెళ్ళికి ఒక్కొక్కరికి 10 గ్రాముల బంగారం,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ కింద వారి వివాహానికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం,సామాజిక భద్రతా పెన్షన్‌ను నెలకు 2,000 నుండి 4,000రూపాయలకు పెంచడం వంటివి వదిలేశారు.వరికి బోనస్ కూడా చాలా మంది రైతులకు ఇవ్వలేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు కుల సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలను మోసం చేశారని హరిప్రియ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,ఏనుగులు ఐలయ్య,బానోత్ శ్రీను,బానోతు లక్ష్మణ్ నాయక్,నీలారపు సంపత్,గుగులోత్ రామకోటి,రేపాకుల వెంకన్న,జరుపల శ్రీను, ఇస్లావత్ వీరన్న,అజ్మీరా సునీల్,కొండల్,శోభన్, బండమీది సంపత్,రేఖ యాకన్న,కీర్తి ఉదేయ్ం, సేందీప్, లెనిన్, వరబాబు,ఎల్లయ్య,అర్జున్,మహేష్,సందీప్,అనిల్ రాజేష్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువజన ఆధ్వర్యంలో నూతన ఎస్సైకి సన్మానం




మోటకొండూరు: ఆగస్టు 14(నిజం చెపుతాం) మోటకొండూరు మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో మోటకొండూరు మండల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అశోక్ సార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు,మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ,మండల సెక్రెటరీ జనరల్ ఎర్ర మల్లేష్,కో ఆప్షన్ సభ్యులు యండి బురాన్,ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులు,జివిలికపల్లి వెంకటేష్,మండల యూత్ ప్రధాన కార్యదర్శులు పన్నాల నవీన్ రెడ్డి,దడిగె మధు,సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు,వర్టూర్ యూత్ గ్రామశాఖ అధ్యక్షులు అనివేష్ రెడ్డి,కాటపల్లి గ్రామశాఖ యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,విద్యార్థి విభాగం నాయకులు అంబాల హరీష్,బొట్ల ప్రశాంత్,వడ్డెబోయిన శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్ ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- మైత్రి మొబైల్స్ యజమాని సాయికృష్ణ**




చౌటుప్పల్,ఆగస్టు14(నిజం చెపుతాం):భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఎస్ఎన్ఎల్ మొబైల్ వినియోగదారులకు ప్రత్యేకమైన ఆఫర్ "ఫ్రీడమ్ ప్లాన్"ను ప్రారంభం చేశారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మైత్రి మొబైల్స్ దగ్గర అందుబాటులో ఉన్నట్లు యజమాని సాయికృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్లాన్ సంబందించిన వివరాల ప్రకారం.. ప్లాన్ ధర కేవలం 1రూ మాత్రమే,30 రోజుల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు.అన్ని నెట్వర్క్ లకు అపరమిత ఫ్రీ కాల్స్, ప్రతిరోజు 2జిబీ డేటా, రోజుకు 100ఎస్ఎంఎస్ ఉచితంగా,ఈ ఆఫర్ కొత్త ప్రీపెయిడ్ వినియోగదారులకు, పోర్టబిలిటీ ద్వారా బీఎస్ఎన్ఎల్ లోకి మరేవారికి అవకాశం కల్పిస్తూ,దానితోపాటు సిమ్ కార్డు కూడా ఇస్తామని తెలిపారు.ఈ అవకాశం వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా భారత స్వాంతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లు

**- స్వాంతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లను పరిచిలించిన: (ఇంచార్జీ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.**



మహబూబాబాద్,ఆగస్టు,14 టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్)గురువారం జిల్లా (ఇంచార్జీ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ పట్టణం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగనున్న 79,వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు అందుకు తగిన విధంగా ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు అతిథులకు ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు వేడుకలకు హాజరయ్యే స్వాంతంత్ర్య సమరయోధులకు, అతిథులు, ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు సమకూర్చాలని, వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించి స్టాల్స్ ను సిద్ధం చేయాలని, సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్కరు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డి.ఈ.ఓ డా. రవీందర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి మరియన్న, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# గొంగిడి యూత్ ఐకాన్ ర్యాలీ విజయవంతం చేయాలి: ముక్కెర్ల సతీష్ యాదవ్

యాదగిరిగుట్ట, ఆగస్టు14(నిజంచెపుతాం) ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ యూత్ ఐకాన్ ర్యాలీని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం యాదగిరిగుట్ట అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆగస్టు 16 న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్వామివారి దర్శనం అనంతరం ఉదయం 9 గంటలకు 2,000 మందితో యూత్ ఐకాన్ ర్యాలీని స్వామి వారి వైకుంఠ ప్రారంభమై గుండ్లపల్లి లో లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీని యాదగిరిగుట్ట పట్టణంలోని యువజన విభాగం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు శారాజి రాజేష్ ,కరుణాకర్, నర్సింగ్ పురుషోత్తం,ఎశ బోయిన లింగం రాజు,మేఖల రాజు,శివరాత్రి శివ,గాదపాక క్రాంతి, రవి,కంసాని చందు,శివరాత్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ జన్మాష్టమి - ప్రీ-ఇండిపెండెన్స్ డే వేడుకలు



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(నిజం చెపుతాం)ములుగు జిల్లా మంగపేట మండలం లో కమలాపురం ఆర్ఎంసి ప్రైవేటు పాఠశాలల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు, కోలాటం ఆడి ఆకట్టుకున్నారు. ప్రీ-ఇండిపెండెన్స్ డే కార్యక్రమం కూడా అత్యంత ఉత్తేజకరంగా జరిగింది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ పతాకాన్ని ఆత్మగౌరవంతో ఊపుతూ, బహుభాషా ప్రసంగాలు, దేశభక్తి గీతాలు, నాటికల ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించారు.వేడుకలను విజయవంతం చేసిన తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బందికి ఆర్ఎంసి పాఠశాల నిర్వహణ కృతజ్ఞతలు తెలిపింది.

# శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ఆర్చి స్లాబ్ పనుల ప్రారంభోత్సవం

**- ఆర్చి ధాత గోపగోని లక్ష్మణ్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభం**



చౌటుప్పల్,ఆగస్టు14 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కీర్తిశేషులు గోపగోని సుజాత జ్ఞాపకార్థంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ఆర్చి పనుల్లో భాగంగా గురువారం రోజున ఆర్చి స్లాబ్ వేశారు.ఈ కార్యక్రమాన్ని ఆర్చ్ ధాత గోపగోని లక్ష్మణ్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు,అనంతరం దేవాలయ అధ్యక్షులు సందగళ్ళ సతీష్ గౌడ్, తూర్పునూరి రవి గౌడ్ లు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు,భక్తుల సహకారంతో దేవాలయాన్ని అన్ని రకలుగా అభివృద్ధి చేస్తున్నామని ఇంకా ఎవరైనా ఆసక్తిగల భక్తులు ఉంటే దేవాలయాభివృద్ధిలో భాగం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,అనమోని గోవిందరాజు దండా అరుణ్ కుమార్,బత్తుల విప్లవ గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,కాసుల వెంకటేశం గౌడ్,జిట్టగోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే... ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చు

**- గుత్తా వెంకట్రామ్ రెడ్డి చౌటుప్పల మున్సిపల్ కమిషనర్**




చౌటుప్పల్,ఆగస్టు14 (నిజం చెపుతాం): లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక కస్తూర్బా పాఠశాలలో చిక్క శ్రీను సహకారంతో జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలకు టీ షర్టు, షూస్ లు బహుకరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... చదువుకుంటే మన భవిష్యత్తు మారుతుందని, విద్యార్థినిలు సాధించలేనిది ఏమీ ఉండదని,కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల నందు ఎంతో ప్రావీణ్యమున్న ఉపాధ్యాయులు ఉంటారని. వారు చెప్పిన విధంగా అభ్యసించి మంచి ఉద్యోగాలను సాధించి,తల్లిదండ్రుల పేర్లను, స్కూల్ పేరును నిలబెట్టాలని కోరారు.అనంతరం వెంకట్రామ్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులకు టీ షర్ట్ లు బహుకరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాజ్ జగన్నాథ్,కార్యదర్శి అతహర్ పాషా,కోశాధికారి సిలివేరు మంగయ్య, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా,జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్,ఉప్పు ఆంజనేయులు,చింతల ప్రభాకర్ రెడ్డి,సంపూర్ణ చారి, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వరద నీటిలో పడి యువకుడు గల్లంతు




జడ్చర్ల ఆగస్టు 13, (నిజం చెపుతాం) గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రభుత్వ ఆసుపత్రి ముందు అలుగు పారుతున్నది. ఆ నీటిలో చేపలు ఉన్నాయన్న నమ్మకంతో వరద నీరులో చేపలు పట్టేందుకు వెళ్లిన బోయిలకుంట్ల కు చెంది భాను అనే యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతైన సంఘటన గురువారం సాయంత్రం జడ్చర్లలో జరిగింది యువకుడు గల్లంతయిన ఘటన స్థానిక పోలీసు వారికి తెలుపగా పోలీసుల సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది సహాయంతో వెతుకుతున్నారు

# సీఎం చంద్రబాబుతో మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు భేటీ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. ఆగష్టు 14..నిజం చెపుతాం న్యూస్... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి వి.రావు బుధవారం తాడేపల్లి లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రావలసిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయమని కోరుతూ సీఎం కి విజ్ఞాపన పత్రం అందజేశారు.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను సీఎం చంద్రబాబుకి రావు అందజేసారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి ఎన్టీఆర్ ట్రస్ట్ సిఫార్సు చేసిన పది మంది ఆర్ఫాన్ విద్యార్థులకు ఉచితంగా వసతితో కూడిన విద్యను అందజేయుటకు మోడరన్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి ఎ. రమాదేవి సంసిద్ధత వ్యక్తం చేసి అంగీకార పత్రం అందజేసారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న జి.వి.రావును సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

# పోతు "లా" పంచాయతీ ఆదాయం గండి కి "విశ్వ" ప్రయత్నం






**- తిమ్మాపురం పరిధిలో ఓ ప్రైవేట్ కళాశాలలో అనుమతులు మించి నిర్మాణాలు**

**- రీ ఏసెస్మెంట్ లో అక్రమ కట్టడం గుర్తించిన తిమ్మాపురం పంచాయతీ ఈవో**

**- అనుమతులు మించి నిర్మాణాలు చేపట్టిన ప్రైవేట్ కళాశాల యాజమాన్యం**

**- గిరి గీసుకుని కూర్చున్న రూరల్ మండల అధికారి**

**- పంచాయితీ తీర్మానం పై ఒత్తిళ్లు తీసుకొస్తున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యం**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 14 :-

కాకినాడ రూరల్ నియోజకవర్గం లో రూరల్ మండలం మేజర్ పంచాయతీ తిమ్మాపురం గ్రామంలో అక్రమ నిర్మాణాలతో పంచాయతీ ఆదాయానికి గండి కొట్టిన ప్రైవేట్ కళాశాల ను రీ ఏసెస్మెంట్ లో గుర్తించి యాజమాన్య నిర్వాహకుల కు నోటీస్ ఇచ్చిన మేనమేషాలు లెక్కిస్తున్న కళాశాల యాజమాన్యం వారి తీరుపై గిరి గీసుకుని కూర్చుని చూస్తున్న కాకినాడ రూరల్ మండల ప్రభుత్వ అధికారి మండల అధికారి వివరాల్లోకి వెళితే ..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన జీవో ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రీఎస్సెస్మెంట్ లో భాగంగా 10వేల చదరపు అడుగులు దాటిన భవనసముదాయాల విస్తీర్ణం, నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు మార్కెట్ రేట్ల ప్రకారం పన్నులు విధించి పంచాయతీల ఆదాయం పెంచాలని ప్రభుత్వంస్పష్టం చేసింది. పూర్వం నిర్మించిన సముదాయాలపై ఆదాయం స్వల్పంగా రావడంఏటా 5 శాతం పన్ను పెంచడమే తప్పించి వాస్తవంగా భవనాల నిర్మాణం సమయంలోతీసుకున్న అనుమతులకంటే అదనంగా నిర్మించిన భవనాలతో పంచాయతీలకు ఆదాయంరావట్లేదు. దీంతో రీఎసెస్మెంట్ చేసి పన్నులు పెంచుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీనిలో భాగంగా కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఈవో అధికారుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి తిమ్మాపురం గ్రామంలో ఒక ప్రైవేట్ కళాశాల ప్రభుత్వ అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టారని గుర్తించి గత నెల ఏడవ తేదీన నోటీసు వారికి అందజేయడం జరిగింది. నోటీసు అందుకున్న కళాశాల యాజమాన్యం మేనమేషాలు లెక్కిస్తూ అధికారులపై జులుం చేస్తూ పంచాయతీ అధికారులు, సర్పంచ్ లపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నట్టు గుసగుసలుఈ విషయంపై తిమ్మాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలలో అదనపు గదుల నిర్మా ణాలుకు ఎటువంటి పంచాయతీ తీర్మానం ఇవ్వడం జరగలేదని అనుమతి లేని కట్టడాలకు తగిన రుసుము జరిమానాతో కలిపి పంచాయతీకి జమచేసి అనుమతులు తీసుకుని పంచాయతీకి సహకరించాలని కళాశాల యాజమాన్యాన్ని కోరడం జరిగింది ..పంచాయతీ కార్యదర్శినీ వివరణ కోరగా అక్రమ నిర్మాణం గుర్తించి నోటీసు జారీ చేసి నెల రోజులు గడుస్తుందని వారి నుండి ఎటువంటి సమాధానం మాకు చేరలేదని ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలియజేశారు .ఈ విషయంపై ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో కు సంబంధించి గ్రామంలో కూటమి నాయకులు అలాగే గ్రామస్తులు అధికారులు సర్వేన సక్రమంగా నిర్వహించి పారదర్శకంగా పంచాయతీ ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. అలాగే అధికారులు బడాబాబులు వ్యాపార,వాణిజ్య, విద్యా సముదాయాలు, అనధికారికభవనాల జోలికెళ్లకుండా తూతూమంత్రంగాఎసెస్మెంట్ చేసి నామమాత్రపు పన్నువిధించేలా చర్యలుతీసుకుంటున్నారు. ఇటువంటి పునరావృతం కాకుండా పారదర్శకంగా అధికారులు ప్రవర్తించాలని స్థానికులు కోరుతున్నారు.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన ప్రైవేట్ కళాశాల యాజమాన్యం పై ఉన్నతాధికారులు సరైన చర్యలు తీసుకుని పంచాయతీ ఆదాయం పెంచేలా చూడాలని కూటమి నాయకులు, గ్రామస్తులు తెలిపారు మరి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# నేటి నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఏర్పాట్లు పూర్తి..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 14 : – రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎమ్ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలో శుక్రవారం నుంచి మహిళలకు ఉచిత బస్ స్కీం ప్రారంభం కానుంది. స్త్రీ శక్తి పేరుతో అమలు చేసే ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు.ఆ తర్వాతే జీరో ఫేర్ టికెట్ల జారీ ప్రారంభమవుతుంది. విజయవాడ పిన్ బస్టాండ్లో సా.5 గంటల సమయంలో సీఎం ఈ పథకాన్ని ప్రారంభిస్తారు.శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో ఈ పథకం ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలో 177బస్సులు ఉన్నాయని,పథకం వినియోగించుకునే మహిళలు ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డు తప్పనిసరిగా చూపించాలన్నారు. అయితే నాన్స్టాప్, ఇతర రాష్ట్రాలకు వెళ్లే, పర్యాటక,లగ్జరి,సూపర్ లగ్జరీ, సప్తగిరి(తిరుమల), ఆల్ట్రా డీలక్స్, స్టార్ లైనర్,ఏసీ బస్సుల్లో స్కీమ్ వర్తించదన్నారు.రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చునని తెలిపారు. త్వరలో కాకినాడ డిపోకు 50ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్నాయని వీటిలో కూడా ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

# దానగుణంతో అమితానందం




కాకినాడ, ఆగస్టు 14 (నిజం ప్రతినిధి): సమాజ సేవలో ప్రధానమైనది మానవ సేవ అని తోటి మనిషికి సేవ చేయడంలో కలిగే ఆనందం ఎనలేనిదని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో విశ్రాంతి తాసిల్దార్ రేలంగి బాపిరాజు సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిని గ్రహించడంలో, మంచి పనిని చేయడంలో దాతృత్వం దాగి ఉందన్నారు. తాసిల్దారు గా రిటైర్ అయిన తర్వాత వచ్చే పెన్షన్ నుండి ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్న బాపిరాజు సేవా తత్పరత అభినందనీయమని వెంకటేశ్వరరావు తెలిపారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,డాక్టర్ శిరీష ,ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కవాతు పరిశీలన...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 14: – 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాకినాడ జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు పోలీసు బలగాల స్వాతంత్ర దినోత్సవ కవాతు సాధన సన్నద్ధతను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పరిశీలన చేసినారు. పోలీసు బలగాల కవాతులో ఉన్న లోపాలను గుర్తించి సిబ్బందికి తెలియచేస్తూ రేపు జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుక రోజున బలగాలు మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా ఈ వేడుకలో పాల్గొను ముఖ్య అతిథికి గౌరవ వందనం చేసే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అతి ముఖ్యమైన పాత్ర పోలీస్ కవాతు అని జాతీయ పతాకానికి వందనం చేసే సమయంలో మైదానంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు జిల్లా ఎస్పీ ఇచ్చారు.ఈ కవాతు పరిశీలనలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పరిపాలన ఎంజెవి భాస్కర్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, ఎస్.బి. డిఎస్పి కేవీ. సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, పరేడ్ కమాండెంట్ ఏఆర్ డిఎస్పి శ్రీహరిరావు, ఆర్ఐ లు శ్రీ నరసింహ మూర్తి , వెంకటరావ్ లు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**-పిఠాపురం భాష్యం పాఠశాలలో**

పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) ఆగస్టు 14స్థానిక వైయస్సార్ గార్డెన్స్ భాష్యం స్కూల్ నందు ఆగస్టు 14 వ తారీఖున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుని మరియు గోపికల వేషధారణలో వచ్చి అందర్నీ అలరించారు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలిపర్తి వేణు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భాష్యం స్కూల్ నందు ఘనంగా జరుపుకుంటామని కృష్ణుని జననం పురస్కరించుకొని జరుపుకునే ముఖ్యమైన పండగే ఈ శ్రీకృష్ణాష్టమి అని శ్రీకృష్ణుడు ధర్మసంస్థాపన కోసం దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించాడని చిన్నప్పటి నుండి కృష్ణుడి ఎన్నో కష్టాలు,బాధలు ఎదురుకున్నా ధైర్యం గా కంసుని సంహారించి లోకాన్ని కాపాడాడని చెడు పై మంచి ఎప్పుడు విజయం సాధిస్తుంది అని ప్రిన్సిపల్ పోలిపర్తి వేణు వివరించారుపాఠశాల ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము కృష్ణాష్టమి వేడుకలు తమ పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తామని విద్యార్థినీ విద్యార్థులకు ఈ బాల్య దశనించే శ్రీకృష్ణుని యొక్క గొప్పతనాన్ని ఆయన చేసిన లీలలను వివరించారఅనంతరం భగవద్గీతలోని శ్లోకాలను విద్యార్థిని విద్యార్థులు ఆలపించారుచక్కని గాన,నాట్య ప్రదర్శనలు ఇచ్చారు అనంతరం చిన్నారులతో ఉట్టి కొటే కార్యక్రమం నిర్వహించి అందరికీ ప్రసాదాన్ని అందించారుఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని అందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు

# రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో ( రామరాజు ) ఆగస్టు 14 : – విద్యతో బాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే రవీంద్రభారతి పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాలబాలికలు గోపిక బాలకృష్ణుల వేషధారణలతో ఆహూతులను అలరించారు.సాంప్రదాయ కీర్తనలను ఆలపిస్తూ మనోహరంగా నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నారులను ఎంతగానో ఉత్తేజపరిచారు. డిఐ ఉత్తమ్ చంద్ కృష్ణాష్టమి ప్రాముఖ్యతను చిన్నారులతో పంచుకున్నారు.అనంతరం జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సిజిఎం వసంత, ఏజిఎం వెంకటేష్, జీఎం రమ్య కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వేంద్ర వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ గా ఆచంట రామచంద్రరావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి)ఆగష్టు 14..నిజం చెపుతాం న్యూస్.. పెదపూడి మండలం వేంద్రలో కొలువైన సుప్రసిద్ధ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాలస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా జనసేన పార్టీ కి చెందిన ఆచంట రామచంద్రరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, జనసేన సమన్వయ కర్త రావడా నాగు, మండల పార్టీ అధ్యక్షుడు వీరాస్వామి,వేంద్ర జనసేన నాయకులు అభినదించారు.


# ఘనంగా మోడరన్ ఏబీసీ ప్రైమరీ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. ఆగష్టు 14..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం ముచ్చిమిల్లిలో గల ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రాధాకృష్ణుల వేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సీనియర్ టిడిపి నాయకుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా అన్ని పండుగలను మోడరన్ విద్యాసంస్థలలో క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు.మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.. ప్రపంచానికి భగవద్గీత అనే గొప్ప మహత్తర గ్రంధాన్ని అందజేసిన శ్రీకృష్ణ భగవానుని పుట్టినరోజు పర్వదినాన్ని విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందాయకమన్నారు. అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ... విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక విలువలను వెలికి తీయడానికి క్రమం తప్పకుండా ప్రతి పండుగ నిర్వహిస్తున్నామన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు, మోడరన్ ఏబీసీ స్టాప్,విద్యార్థులు పాల్గొన్నారు

# పులివెందుల విజయం ప్రజా విజయం...

**- పల్లం సరోజినీ జీవన్**



బాపట్ల( నిజం చెపుతాం )మూడు దశాబ్దాల తర్వాత ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీ అందించటం జరిగిందని పులివెందుల ప్రజలకు స్వాతంత్రం వచ్చిందని ప్రజల స్వేచ్ఛ వాయువును పీల్చుకోవటం జరిగింది అని ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకున్నారని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి గొప్ప విజయం అందించారని ,గతంలో నామినేషన్లు వేయటానికే భయపడే పరిస్థితుల నుండి జగన్ అడ్డాలో టిడిపి ఘన విజయం సాధించటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రివర్యులు నారా లోకేష్ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం అని, త్వరలోనే వైసీపీ జండా పీకేయడం ఖాయమని, ప్రస్తుత ప్రజాస్వామ్య బద్ధంగా పులివెందులలో జరిగిన ఎన్నికలలో టిడిపి అభ్యర్థి గెలవడం పట్ల, ఈ విజయం ప్రజల విజయం,కార్యకర్తల విజయం అని పల్లం సరోజిని జీవన్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది

# షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ లంగర్ హౌస్ బ్రాంచ్ నూతన కమిటీ...

గండిపేట్, ఆగస్టు 14 (నిజం చెపుతాం): షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ లంగర్ హౌస్ బ్రాంచ్ నూతన కమిటీ అధ్యక్షులుగా డి. రాజేశ్వర్ , జనరల్ సెక్రటరీ గా, బోగి బాలరాజ్ ను నియమిస్తూ ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దొమ్మటి సుదర్శన్ బాబు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యాలయం అయిన అంబేడ్కర్ భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమం లో హరిదాస్ పురా అధ్యక్షులు బోగి మహేష్, జనరల్ సెక్రటరీ దొమ్మటి శ్రీకాంత్, ఎస్ సి ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు రమేశ్, పూర్ణ చందర్, పాండు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి గవర్నమెంట్ పథకాలు నోచుకోని దళితుల కు




న్యాయం చేకూరుస్తానని ప్రమాణం చేయడం జరిగింది.

# కేశంపేట కాంగ్రెస్ యువ నాయకుడు పార్టీ మారినందుకు కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదనా

కేశంపేట ఆగస్టు 14 (నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి తినలేని సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ నిక్కాస్తైన నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడడం చాలా బాధాకరమని కాంగ్రెస్ నాయకుడు బొజ్జం శ్రీశైలం , తిమ్మగల రామచంద్రయ్య,ఆవేదన వ్యక్తం చేశారు, యువ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో విలువలు లేకపోవడం వలన పార్టీని వీడడం జరిగిందని ఆయన అన్నారు, పార్టీలో నాయకుడు గా ఎదగాలి అంటే కార్యకర్తల కష్టం ఎంతో ఉంటుంది కాబట్టి కార్యకర్తలను ఇకనైనా గుర్తించకపోతే కేశంపేటలో మరింతమంది కార్యకర్తలు పార్టీ మారే అవకాశం మునుముందు ఉంటుందని ఆయన అన్నారు.కార్యకర్తలకు విలువ ఇవ్వాలి కార్యకర్తలను గుర్తించాలి అని ఆయన సూచించారు.



# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు

గరిడేపల్లి ఆగష్టు 14(నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం లో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. తాళ్ల మల్కాపురం, పొనుగోడు, అబ్బిరెడ్డిగూడెం గ్రామాలలో ఆగని వాగులు నిత్యవసర పనులకు తప్పనిసరి పరిస్థితుల్లో పది కిలోమీటర్లు వేరే మార్గం ద్వారా వెళ్ళవలసి వస్తుంది. మండలంలో ఇప్పటివరకు గారకుంట తండా, పరెడ్డిగూడెం ఇండ్లు కూలిపోయినవి. వ్యవసాయ పనులకు రైతులు రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం తీవ్రతరమైతే వైద్యం మంచినీరుకు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# షిరిడి సాయి నగర్ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ,ఆగస్టు 14 ( నిజం చెపుతాం ) కోదాడ పట్టణంలో వరద నీటి ముంపు ప్రాంతామైన షిరిడి సాయి నగర్ కాలనీని పరిశీలించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అన్ని డిపార్ట్మెంట్ లు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.రానున్న 2,3 రోజులు భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతేనే తప్ప ఇంటి నుండి బయటకు రావాలని సూచించారు.గత సంవత్సరం వచ్చిన వరదలు దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు ఛేపట్టామని తెలిపారు. వరద తగ్గేంతవరకు వారి వారి ఇళ్లలోకి రాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామా దేవి, మున్సిపల్ అధికారులు, కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# రామవరం అర్బన్ పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ

**- డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 14 ( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి రామవరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పిహెచ్‌సి లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆమె సందర్శన సందర్భంగా, ఆమె నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సిడిలు)తో బాధపడుతున్న రోగులతో , మాట్లాడారు.అటువంటి పరిస్థితులను నిర్వహించడం నియంత్రించడంలో జీవనశైలి మార్పుల ప్రాముఖ్యతను తెలియజేసినారు . రోగులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు రోగులు వారి మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంబించాలని తెలియజేసినారు.డాక్టర్ జయలక్ష్మి పిహెచ్‌సిలో గర్భిణీ స్త్రీలతో



మాట్లాడి వారు బాధలు తెలుసుకున్నారు సికిల్ సెల్ అనీమియా తలసేమియాను ప్రారంభ దశలోనే గుర్తించడానికి అన్ని గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా హెచ్‌పిఎల్‌సి పరీక్షలు చేయించుకోవాలని ఆమె వైద్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో డాక్టర్ రాము నాయక్ (మెడికల్ ఆఫీసర్), డాక్టర్ పుల్లా రెడ్డి (ప్రోగ్రామ్ ఆఫీసర్), ఎండీ ఫైజ్మోహియుద్దీన్ (డిప్యూటీ డెమో), స్టాఫ్ నర్స్ శంకరమ్మ స్ఫూర్తి పాల్గొన్నారు.

# వారానికి మూడుసార్లు కలితి ఆహారం???





**- పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్షన్ అధికారులు**
**- సంఘటన జరిగి 45 రోజులైనా ఇంతవరకు ఇవ్వని రిపోర్ట్**
**- నానాటికి మారని అధికారులు తీరు**
**- ఆ రెస్టారెంట్లో బిర్యానీ తింటే అంతే సంగతులు**
**- అయోమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోజురోజుకీ విస్తరించిపోతున్న బిర్యానీ హొటల్లు ఒక పేరు కాకపోతే మరొక పేరుతో హొటల్స్ నిర్వహిస్తూ నిర్వాకులు ఒక్కటే అని జనాలు అనుకుంటున్నారు. ఎంతకాలం ఈ ప్రజలను మోసం చేస్తూ వ్యాపారాలను నిర్వహిస్తారు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా ప్రశ్నించిన వారిపై తిరుగుబాటు చేస్తారా తరచూ ఇవే మాటలు వింటున్న సెలవు దినాలలో కుటుంబ సమేతంగా ఏదైనా ఒక హొటల్కు వెళితే ఆ హొటల్లో కలిపి ఆహారం తిని ఆ కుటుంబ సభ్యులు హాస్పిటల్స్ ఫాలో అవుతున్న వైనం మనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చూస్తున్నాం ఇంత జరుగుతున్న పట్టించుకోని ఫుడ్ ఇన్ఫెక్షన్ అధికారులు అసలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆహార తనిఖీ అధికారులను ప్రభుత్వంఎందుకు నియమించలేదు అర్థం కాని ప్రశ్న. ఇదే అదునుగా భావించి కొందరు వారి వ్యాపారాల కోసం చౌకగా దొరికే మాంసమును తీసుకువచ్చి సరైన పద్ధతిలో ఆహారాన్ని వండక కలుషితఆహారాన్ని వండి ధనాపేక్షనుకు పాల్పడుతున్నారు. ఇన్ని జరుగుతున్న మున్సిపల్ అధికారులే కానీ అధికారులే కానీ సరైన చర్యలు తీసుకోక హొటల్ యజమానులు రెచ్చిపోతున్నారు. ఇకనైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సరైన ఆహారతానికి అధికారిని ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని జిల్లాలో ప్రజలు కోరుకుంటున్నారూ

# వరద సహాయక చర్యల కోసం జిల్లాకు కోటి రూపాయలు మంజూరు

**- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారులు**
**- భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాల నేపధ్యలో సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున నిధులు విడుదల చేసినట్టు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల తో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో మరింత అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న




పరిస్థితులపై కలెక్టర్లను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రెడ్ అలెర్ట్ ప్రకటించిన మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ల కు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి పది జిల్లాలలో సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని మంత్రి తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెంటనే వెనక్కి పిలిపించాలని ఆదేశించారు. లోతట్టు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ప్రజలను కోరారు.

# రాజీవ్ గాంధీ స్ఫూర్తితో దేశ ఐక్యతకు పాటుపడదాం

**- డిసీసీ అధ్యక్షుడు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి.**
**- జిల్లా కేంద్రం లో రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ( నిజం చెపుతాం)సమాజంలో మత సామరస్యం,అభివృద్ధి పట్ల అవగాహన పెంచుతూ దేశ ఐక్యత కోసం పాటు పడదామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కర్ణాటక రాష్ట్రం నుండి బయలుదేరిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర నారాయణపేట జిల్లాలో ప్రవేశించింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,జ్యోతి యాత్రకు సింగారం కూడలి దగ్గర ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ సమాజంలో మతసామరస్యాన్ని కాపడేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కృషి చేస్తుందన్నారు.కుల మతలకు అతీతంగా దేశ ప్రజల్లో ఐక్యత సౌభ్రాతృత్వం పెంపొందించడం యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు.దేశ ఐక్యత శాంతి సద్భావన కోసం రాజీవ్ గాంధీ చూపిన మార్గాన్ని ప్రజలకు తెలియచేస్తు,యువతలో సామాజిక దేశభక్తి విలువలను,నాటేందుకు ఈ యాత్ర ద్వారా చైతన్యం



తీసుకురావడం జరుగుతుందని వివరించారు.అనంతరం యాత్ర ను తెలంగాణ బోర్డర్ జిలాల్ పూర్ గ్రామం వరకు నిర్వహించి కర్ణాటక రాష్టానికి యాత్రను సాగనంపారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర జాతీయ అధ్యక్షుడు ఆర్.దొరై, కన్వీనర్ సుజేంద్ర శెట్టి, అధ్యక్షుడు శ్రీనివాసయ్య, పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీం, సీనియర్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, ధన్వాడ మండల అధ్యక్షుడు నరహరి ముదిరాజ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహిముద్ ఖురేషి, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్, యూసుఫ్ తాజ్,పళ్ళ అనిల్,ఎరుకలి వెంకటయ్య,బాపనపల్లి అంజి,మారెప్ప,రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ పర్ తిరంగా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 15 (నిజం చెపుతాం)79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశాల మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి మల్లారెడ్డి సూచన మేరకు ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మారనేని ఫణీంద్ర ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక జెండా పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు త్రివర్ణ పతాకాన్ని అందజేస్తూ రేపు తప్పకుండా ప్రతి ఇంటిపైన మన జెండాను



ఎగురవేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ సీనియర్ నాయకులు జాజుల నగేష్ గౌడ్ అంజిరెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ సోలేటి బ్రహ్మాచారి యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడిల బలోపేతానికి కృషి






**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 14 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై విద్యార్థులకు అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను సైతం బలోపేతం చేస్తున్నామని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన పూర్వపు విద్యను అందించాలని ఎమ్మెల్యే అంగన్వాడి టీచర్లను ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి






**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 (నిజం చెవుతాం)ఇంజనీరింగ్ విద్యను చదువాలనే ఆకాంక్ష ఉండి చదువుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మహబూబ్ నగర్ లోని జికే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో ఉచితంగా ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు 100 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మహబూబ్ నగర్ నగరం లోని ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ ఎంవిఎస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత కలలు కనాలని, వాటిని సాకారం చేసుకోవడానికి కృషి చేయాలని, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఇంజినీర్ కావాలని ఆకాంక్ష ఉన్నప్పటికీ ఇంటి పరిస్థితులు అనుకూలించక, కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేక, ఏదో ఒక కోర్సు లో చేరిన వారు, ఇంటర్మీడియేట్ లో మెరిట్ కలిగి ఉన్న వారికి ఇంజనీరింగ్ చదివే గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే గారు చెప్పారు. ఇంజనీర్ కావాలని కలలు కన్నవారి కలలను నిజం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఇంజనీరింగ్ విద్యను చదవాలనే ఆసక్తి కలిగిన వారు వీలైనంత త్వరగా అప్లికేషన్ పూర్తి చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కానీ, మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యాలయం లో కాని అందజేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేష్, పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు నరేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 14 (నిజం చెపుతాం)జిల్లాలో భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ గురువారం వనపర్తి మండలం అంకూర్ గ్రామం వద్ద రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగు ఉధృతిని స్వయంగా పరిశీలించారు.బుద్ధారం కుడి కాలువ పొంగి పోర్లడంతో ఇరిగేషన్ శాఖ అధికారులు జంగమయ్య పల్లి, బలిజ పల్లి చెరువుల ద్వారా నీటి అలుగు పారి అంకురు వద్ద ఘనపూర్ వనపర్తి రోడ్డుకు అడ్డంగా నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఉధృతంగా పారుతున్న నీటిని పరిశీలించిన కలెక్టర్ రెండు వైపుల పోలీస్ సిబ్బంది నిలబడాలని, పాదచారులు కానీ, వాహనదారులు కానీ రోడ్డు దాటకుండా రోడ్డు మూసివేసి కాపలా కాయాలని ఆదేశించారు. రోడ్డు పై నుండి ప్రవాహం తగ్గే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ డి. ఈ ని ఆదేశించారు.జిల్లాలో ఎక్కడైనా కాజ్ వే ల ద్వారా, రోడ్డు పై నుంచి నీటి ప్రవాహం ఉంటే ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ డి. ఈ ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 14 (నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు.గురువారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధికి పాటుపడిందని ఇందులో భాగంగానే వసతి గృహాల్లో, గురుకులాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో 40% మెస్




చార్జీలను పెంచి ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యవంతంగా అందించాలనీ ప్రధానోపాధ్యాయుడు యుగంధర్ ను ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజననికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**- ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా పకడ్బందీగా ముందస్తు చర్యలు**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 14 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు తీసుకోవాల్సిన అప్రమత్తత పై గురువారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలసి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత 24 గంటల్లో కొన్ని మండలాల్లో భారీగా మరికొన్ని ప్రాంతాల్లో మోస్తారు వేషాలు పడ్డాయని, ఎలాంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖా ఇచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, విపత్కర పరిస్థితి ఏర్పడితే ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లా యంత్రాంగం అన్ని రకాల సహాయ సామాగ్రితో పోలీస్, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోనీ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు



తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలోని ఘనపూర్ మండలంలో 116 మిల్లీ మీటర్లు, పెద్దమందడి 103, కానాయపల్లి గోపాల్పేట్, వనపర్తి మండలాల్లో 98 మిల్లీ మీటర్లు, విలియం కొండ , మీరాస్పల్లి, ఆత్మకూర్, సోలిపూర్, రేవల్లి, మదనాపూర్, పానగల్, అమరచింత, యేదుల మండలాల్లో 60 నుంచి 95 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగిలిన ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురిసినట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల వల్ల జరిగే సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు అండగా ఉంటుందని, కలెక్టర్లు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి ఎక్కడ ఆస్తి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలకు గండ్లు పడితే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు.రానున్న రోజుల్లో సైతం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు, సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వడం లేదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు అండగా ఉండాలని ఆదేశించారు.వర్షాలు పూర్తి అయ్యాక పాడైపోయిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయించాలని డ్రైనేజీ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. జిల్లాలలో ఎక్కడైనా పంట నష్టం జరిగి ఉంటే సర్వే చేయించి నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, జిల్లా నుండి ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

**- జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దిరాజు ఎన్నిక**
**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 14 (నిజం చెపుతాం)నేడు బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య అతిథి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు 421 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా నెలకు ప్రతి మహిళకు 2500/- నిరుద్యోగులకు 4016/- నిరుద్యోగ భృతి ఆసరా పెన్షన్లు 4000/- దివ్యాంగుల పెన్షన్ 6000/- కళ్యాణ లక్ష్మి కింద లక్షతో పాటు తులం బంగారం 18 ఏళ్ల నిండిన ప్రతి విద్యార్థినికి ఉచిత స్కూటీ జాబ్ క్యాలెండర్ ద్వారా ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఇందిరమ్మ ఇల్లు పథకాలు అమలు చేయలేక ఘోర వైఫల్యం చెందాడని స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయవలసిందేనని 42% రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు పంచుతామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని దేశంలో మూడు రాష్ట్రాలకు పరిమితమై ప్రజల ఆదరణ



పొందలేక రాబోయే బీహార్ ఉత్తరప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓట్ల చోరీ పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని ఎలక్షన్ కమిషన్ అధికారికంగా ఫిర్యాదు చేయమంటే పలాయనం చిత్తగించిన కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని రాబోయే రోజుల్లో హస్తం చేతిలో ఉన్న కర్ణాటక హిమాచల్ ప్రదేశ్ తెలంగాణ కూడా చేజారిపోవడం ఖాయమని అప్పుడు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి సోనియా గాంధీ గాడిద గుడ్డే దిక్కని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్ర



రావు ఆదేశం మేరకు నూతన జిల్లా కమిటీ మరియు కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు,పద్మమ్మ కే.శివారెడ్డి, గోర్ల బాబురావు, రాఘవేందర్ గౌడ్,మొరార్జీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాస్ గౌడ్ పెద్దిరాజు.పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి






**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 14 (నిజం చెపుతాం)గురువారం వనపర్తి జిల్లాలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ. విద్యార్థులు మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలతో పట్టుబడితే శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. మరియు డ్రగ్స్ వాడటం వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా రూపొందించిన లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించారు. అదేవిధంగా కళాశాలలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని. కమిటీ సభ్యుల వివరాలను నోటీస్ బోర్డులో ఉంచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో తమ పిల్లలు ర్యాగింగ్ కు పాల్పడారని అంగీకార పత్రం తీసుకోవాలని తెలియజేశారు. పోక్సో యాక్ట్ గురించి వివరిస్తూ మైనర్ బాలబాలికల అంగీకారంతో చేసుకున్న వివాహాలు లేదా శారీరకంగా కలిసిన కూడా చట్ట ప్రకారం శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పుష్పలత సైకియాట్రిస్ట్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య మరియు మెదడు సంబంధిత సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ ఉత్తరయ్య, వైస్ ప్రిన్సిపల్ నరేష్ యాదవ్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ ఆశాజ్యోతి పాల్గొన్నారు.